1

నవతెలంగాణ

వరంగల్

ఆదివారం నవంబర్ 17, 2024

సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి

సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సొసైటీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, బానోతు పూల్ శంకర్, జున్నుతుల రమాదేవి మహేందర్‌రెడ్డి, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, మహమ్మద్ బషీర్, గూళ్ల కవిత, ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మోహన్‌కాంత్, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సిబ్బంది సాదు కట్టారెడ్డి, మంచాల శ్రీనివాస్, కొలగాని రాఘవులు, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, రాజు, నరేష్, జంగిలి ప్రదీప్ పాల్గొన్నారు.

సహకార సంఘంలో రగడ

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రగడ జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్‌ల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఉప్పరపల్లి గ్రామంలోనీ రైతులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నూతన రుణాల విషయంలో నో డ్యూ సర్టిఫికెట్లను తీసుకెళ్లి ఇవ్వడంతో నా గ్రామంలోని రైతులకు నాకు తెలియకుండా సొసైటీ నుండి నో డ్యూ సర్టిఫికెట్లు తీసుకెళ్లి ఎలా ఇస్తావంటూ నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. సొసైటీలో గొడవ జరుగుతుందన్న విషయం పోలీసులకు తెలియడంతో నర్సంపేట సిఐ రమణమూర్తి, నెక్కొండ ఎస్ఐ మహేందర్, చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తిలు పోలీస్ సిబ్బందితో వచ్చి గొడవ పడుతున్న వారినీ సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'పుస్కోస్'లో వార్షిక క్రీడలు ప్రారంభించిన ఎస్సై



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలోని పుస్కోస్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో శని వారం 27వ వార్షిక క్రీడలను ప్రారంభించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎస్సై చందర్ ఎస్సై రాజు ఎం ఈ ఓ శ్రీధర్ లు హాజరై వారు ప్రారంభించారు విద్యార్థుల మార్చ్ ఫస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చందర్ మాట్లాడుతూ శారీర దారుడ్యానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డైసీ మాల, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ అంటోనీ సిస్టర్స్ జెనీఫర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల చెమట చుక్కలే దేశ ప్రగతి రథచక్రాలు

- ఎస్ఆర్ఆర్ సంస్థల చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

- ఏఐటీయుసి యూనియన్ ఆధ్వర్యంలో మహాన్నదానం



నవతెలంగాణ-రాయపర్తి

భవన నిర్మాణ కార్మికులు, కాఫీ మేస్త్రి కార్మికుల చెమట చుక్కలే దేశ ప్రగతికి రథచక్రాలని ఎస్ఆర్ఆర్ సంస్థల చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఏఐటీయుసి యూని యన్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. మొదటగా యూనియన్ అరుణ పతాకాలను ఎగురవేశారు. తదుపరి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గబ్బెట కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. భవనాలు, ప్రాజెక్టులు నిర్మించాలన్న, ప్రభుత్వ అభివద్ధి పనులు విజయవంతంగా పూర్తి కావాలన్నా కార్మికులే ముఖ్యమన్నారు. అభివద్ధి నిర్విరమంగా కొనసాగుతుంది అంటే కార్మికుల శ్రమ వెలకట్టలేనిది అని కొనియాడారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదవశాత్తు మరణించిన, గాయాల పాలైన, ఆడపిల్లలకు పెళ్లి అయిన లేబర్ కార్డు ఎంతో అవసరపడుతుందని వివరించారు.కార్మికుల ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వాలు సైతం ముందుకు వచ్చి సకాలంలో సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఏఐటీయుసి హక్కుల కోసం చేసే ఉద్యమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ముందుంటుందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకయ్య, ఉపాధ్యక్షుడు భూముల అంజయ్య, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రమణయ్య' ఆశయాలను కొనసాగించాలి

మున్సిపల్ జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్



నవతెలంగాణ-వరంగల్

వంగ రమణయ్య ఆశ యాలను కొనసాగించాలని మున్సిపల్ జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్ అన్నారు. శనివారం వంగ రమణయ్య మొదటి వర్థంతి సభను జేఏసీ ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ఏల్పుల ధర్మరాజు హాజరై మాట్లాడారు. వంగ రమణయ్య వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ, యూనియన్ నాయకులుగా కొనసాగుతూ ఉద్యోగుల, కార్మికుల శ్రేయస్సు కొరకు పని చేస్తూ యూనియన్ బిల్డింగ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడమే కాకుకుండా, 175 మంది ఎన్ ఎం ఆర్ ఉద్యోగులను పర్మినెంట్ చేయించడానికి అతని భార్యపై ఉన్న బంగారాన్ని కుదవపెట్టాడని గుర్తు చేశారు. అంతే కాకుండా అనేక మంది ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చుటంలో ప్రత్యేక పాత్ర పోషించారు. రమణయ్య మన మధ్యలో లేకపో వడం బాధ కరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రమణయ్య అడుగుజాడల్లో నడిచి ఉద్యోగ కార్మికుల శ్రేయస్సు కొరకు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీ ఎస్ వ్యస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, జేఏసీ నాయకులు బిర్రు శ్రీను,బాకం సంతోష్, కట్కూరి స్వర్ణరాజ్, బానోతు బాలునాయక్, రాజారపు భాస్కర్, కలకొట్ల శ్యామ్, జన్ను ప్రకాష్, బి.రవి, సుకద, సంజీవరెడ్డి, బొక్క ఏలియా చీకటి గిరిబాబు పాల్గొన్నారు.

ఓల్డ్ జీప్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ -నర్సంపేట



ఇటీవల ప్రమా దంలో మరణించిన చల పర్తి గ్రామానికి చెందిన కుంటమల్ల గణేష్ కుటుంబానికి ఓల్డ్ జీప్ అండ్ డ్రైవర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అంద జేశారు. శనివారం అసోసి యేషన్ బాధ్యులు గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గణేష్ భార్య కుంటముల్ల స్వప్న, కుటుంబ సభ్యులకు రూ. 34,400 నగదు ఆర్థికసాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్, సభ్యులు నాగిశెట్టి ప్రవీణ్ వర్రంకి వేణు తాళ్ల పెళ్లి స్వామి నామోజు కేదారి పస్తం కృష్ణ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట

ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ డిమాండ్ చేశారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 14లక్షల మంది విద్యార్థులకు 11నెలల కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే విడుదల చేయాలన్నారు. బీసీ కుల గణన సమగ్రంగా చేపట్టి చట్ట భద్దత కల్పించాలన్నారు. సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టారో స్వేత పత్రం అందజేయాలన్నారు.ఈ డిమాండ్‌లను వెంటనే పరిష్కారం అయ్యే వరకు బీసీ సంక్షేమ సంఘం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సాంబరాతి మల్లేషం, పట్టణాధ్యక్షులు గుండు రవి, జిల్లా ప్రచార కార్యదర్శి సోల్తి రవి, చీర వెంకట్ నారాయణ, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు పంజాల వెంకట్, ముద్దంగుల సంపత్ పాల్గొన్నారు.

కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్‌కు భూములు ఇచ్చిన

రైతులకు 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

సీఎంకు రైతుల తరుపున ఎమ్మెల్యే రేవూరి కృతజ్ఞతలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతుల కోరిక మేరకు 2024 జూన్ 29న సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్టైల్‌పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ



కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని సీఎం పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు. నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా టెక్స్టైల్ పార్క్‌లో రైతులు ఇండ్ల పట్టాలు తీసుకోనున్నట్టు తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్టైల్‌పార్క్‌కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లక్ష మంది మహిళలతో

ప్రజాపాలన విజయోత్సవ బహిరంగసభ

టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హన్మ కొండలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ టిపిసిసి, రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరించడానికి ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. లక్ష మంది మహిళలతో ఏర్పాటు చేస్తున్న



ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ చరిత్రలో ఈ బహిరంగసభ చారిత్రా త్మకంగా నిలిచిపోతుందన్నారు. పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కేవలం 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు, నెరవేర్చిన హామిలను వివరించ డానికే ఈ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1.20 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారన్నారు. 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని, రూ.500లకే గ్యాస్ పథకం అమలవుతుందన్నారు. విలేకరుల సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహదారులు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచంద్రనాయక్, హన్మకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ ఎండి రియాజ్, వక్ఫ్ బోర్డ్ ఛైర్మెన్ బియాబాని, వరంగల్ డిసిసిబి ఛైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆకాశవాణిలో 'బాలజ్యోతి' విద్యార్థుల కార్యక్రమం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి కేంద్రంలో జరిగిన చిన్నారి లోకం శీర్షిక కార్యక్రమం నేడు (ఆదివారం) ప్రసారం అవుతుందని పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ చక్రపాణి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 20మంది విద్యార్థులు వరంగల్ ఆకాశవాణి కేంద్రంలో పాటలు నాటిక పద్యాలు స్కిట్ ప్రసంగం కథ జీకే తోపాటు సూక్తులు తదితర



అంశాల్లో పాల్గొని ప్రతిభ చాటారన్నారు. విద్యార్థులలో పఠన నైపుణ్యాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతా యన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ సహా పాఠ్య కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వారిలో ప్రతిభ బయటకు వస్తుందని స్టేజి ఫియర్ పోతుంద న్నారు. ఈసందర్భంగా తమ పాఠశాల విద్యార్థులకు అవకాశం కల్పించిన ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్, ప్రోగ్రాం ఇంచార్జి నరేష్ లకు కతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 17న అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం 9:30గంటలకు పాఠశాల విద్యార్థుల ప్రదర్శన కార్యక్రమం ప్రసారం అవుతుందని అన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) పర్వతగిరి మండల కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు వరంగంటి సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వరంగంటి సంపత్, వి.అరవింద్ కుమార్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంఘ కార్యకలా పాలలో చురుకుగా పాల్గొంటున్న మండల కమిటీని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల సమస్యలపై సంపూర్ణ అవగాహనతో పరిష్కారానికి కషి చేస్తున్న సంఘం టిఎస్ యుటిఎఫ్ మాత్రమే అని అన్నారు. రాబోయే నల్గొండ - ఖమ్మం - వరంగల్ నియోజక వర్గ



ఎం.ఎల్.సి ఎన్నికలలో ఉపాధ్యాయ, విద్యారంగ పరిరక్షణ కోసం అహర్నిశలు కషి చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ మాట్లాడుతూ కుల గణన సర్వే సంద ర్భంగా ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడాన్ని ఖండించారు. ఒంటిపూట బడుల వల్ల ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యే ప్రమాదమున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న 4 విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్ తక్షణమే పి.ఆర్.సి నివేదికను తెప్పించు కొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ప్రతి పాదించారు. అధ్యక్షులు వరంగంటి సంపత్, ఉపాధ్య క్షులు: పి.ప్రసాద్, ఎం.రమాదేవి ప్రధానకార్యదర్శి: వి.అరవింద్ కుమార్, కోశాధికారి: వి.రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శులు: చంద్రభాను రాజు, రజిత, సునిత, సాంబరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు వరంగంటి సంపత్ మాట్లాడుతూ తమ పై విశ్వాసంతో మండల బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, మోడల్ స్కూల్స్ కన్వీనర్ నారా శ్రీనివాస్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

26న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

- సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. శనివారం ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు సంఘాల ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ సమీపంలోని ఓంకార్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఏఐసిటియు, ఐఎఫ్టీసీ, ఐ ఎఫ్ టి యు, రైతు సంఘం జిల్లా ప్రతినిధులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, నర్ర ప్రతాప్, పుల్ల రమేష్, అక్కెనపల్లి యాదగిరి, గంగుల దయాకర్, రాచర్ల బాలరాజులు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. 26న జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, గున్నాల ప్రభాకర్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాశం రవి, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రైతు సంఘం నాయకులు సోమిడి శ్రీనివాస్, వల్లందాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



చేపట్టాలని శనివారం ఆయా ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యకాస సంఘాల ఆధ్వర్యంలో ఏఐసిటి యు కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం సాగర్, ముక్కెర రామస్వామి, ఏ ఐ టియు సి జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుల్ల రమేష్, పాశం రవి, ఏఐసిటీయు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐసిటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్రా ప్రతాప్, చుంచు జగదీశ్వర్, సిఐటియు జిల్లా నాయకుడు గున్నాల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిరెడ్డి శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

రైతులు ప్రశ్నిస్తారనే ఎమ్మెల్యే దూరం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య

నవతెలంగాణ- నెక్కొండ

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విసుగెత్తిన ప్రజలు ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రశ్నిస్తారనే ముందస్తుగానే గ్రహించి తనకెదురవుతందనే నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి కొనుగోలు కేంద్రాలపై కన్నెత్తి చూడకుండా ముఖం చాటేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, మండల నేతలు అన్నారు. నెక్కొండలో



శనివారం విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ హమీలు బుట్టధాఖలు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకతమొదలైందన్నారు. రైతులకు రైతు భరోసా, వరి పంటకు భోనస్ ప్రభుత్వ భోగస్ ముచ్చటేనని హెద్దేవా చేశారు. కొనుగోలు కేంద్రాల తీరుపై ఎమ్మెల్యే ముఖం చాటేయ్యడంతో నెక్కొండలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ మరిచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారన్నారు. నెక్కొండ మండలంలో ప్రైవేట్ కార్యక్రమాలకు, ఓపెనింగ్ లకు హజరవుతున్న ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాల్లోని రైతుల సమస్యలు తెలుసుకోకవడం దారణమన్నారు. రైతులకు రైతు బరోసా, వడ్ల భోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని నమ్మకం కల్గించే హమీనిచ్చే బరోసా కరువైందన్నారు. అధికారిక కార్యక్రమాలకు ప్రోటోకాల్‌ను విస్మరిస్తున్న కాంగ్రెస్ నేతలకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని, సొసైటీ ఛైర్మన్లను ప్రక్కనపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే అధికారులు వింత చూస్తున్నారని, ప్రోటోకాల్ నిబంధన తప్పనసరిగా పాటించాలన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ గుంటుక సోమయ్య, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, మాజీ వార్డు సభ్యులు తోట సాంబయ్య, దాసరి శ్రీనివాస్, వాగ్యానాయక్, లింగ్యానాయక్, పొడిశెట్టి సత్యం పాల్గొన్నారు.

సీసీఐ జాతీయ సదస్సుకు శ్రావణ్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-నెక్కొండ

సీసీఐ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సులో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రావణ్ కుమా ర్‌కు ఆహ్వానం అందింది. కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో వినియోగ దారుల ప్రతినిధుల జాతీయ సదస్సు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో



నిర్వహి స్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 53మంది ప్రతినిధులు తొలిరోజు సమావేశాల్లో పాల్గొంటారని, జాతీయ ప్రతినిధుల మండలి మండలి సమావేశానికి హజరు కావాల్సిందిగా సీసీఐ నుండి తనకు తొలిసారి ఆహ్వానం లభించడం సంతోషంగా ఉందని సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రావణ్‌కుమార్ తెలిపారు.

కుల గణన సర్వే పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ,నారాయణ పురం,పర్వతగిరి, ఏబీతండా, దౌలత్ నగర్, ఇస్లావత్ తండాల్లో గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేను ఎంపీడీఓ శంకర్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేశారు.ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో సర్వే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. సర్వేఫామ్‌లో ఉన్న అన్ని కాలమ్స్‌ను నింపాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్,పీఆర్ఏఈ కవిత, ఆయా గ్రామాల ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావంతో బలహీన వర్గాల అభివృద్ధి

టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవీందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో బడుగు బలహీన వర్గాలు సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారని టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ చిలువేరు రవీందర్ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్ర మానికి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఎన్టీ రామారావు తెలంగాణ ప్రాంతంలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. టిడిపి పాలనలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రెండు రూపాయలకే కిలో బియ్యం, వద్ధప్య పెన్షన్ రేషన్ షాపుల్లో జనతా వస్త్రాలు అందించి పేదవారిని ఆదుకున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు పాలనా కాలంలో మహిళలు స్వతంత్రంగా ఎదగాలని భావించి డ్వాక్రా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి, దీపం పథకం కింద గ్యాస్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్, సుధాకర్, దేవేందర్, రాజు, సంపత్, కుమార్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామ శివారు చక్రు తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బాధవత్ బిచ్యానాయక్ ఇటీవల అనారోగ్యంతో మతిచెందగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటు గుగులోతు భోజ్యానాయక్, శ్రీనునాయక్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలోని హెచ్‌పి పెట్రోల్ పంప్ వద్ద రాత్రి చిన్నపెల్లి కుమార్ అనే వ్యక్తి పర్వతగిరి వైపు సైకిల్‌పై వస్తుండగా.... నారాయణపురం శివారు కంబాలకుంటకు చెందిన ఓ వ్యక్తి టూ వీలర్‌పై స్పీడ్‌గా వెళుతూ కుమార్‌ను ఢీకొట్టాడు. దీంతో కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అతనిని ఆసుపత్రికి తరలించారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన 'మాస్' నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపల్ నూతన కమిషనర్ సుధీర్‌ను శనివారం మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు, ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దెపాక రవీందర్, నాయకులు జన్ను రాములు, మారేపల్లి ఎల్లయ్యమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించాలని, పట్టణంలోని సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 17, 2024 | www.navatelangana.com

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : సీఐ



నవతెలంగాణ-కమలాపూర్

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ హరికృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్ లో యాంటీడ్రగ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను పాడు చేసుకోవద్దని విద్యార్థుల కోరారు. యాంటీ డ్రగ్స్ పైన నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుబాబు, హెచ్ఎం రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రవీణ్ అరుణ రూప,రాజ్ కుమార్, ప్రవళిక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ అని మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మైనార్టీ రుణాలను సైతం కాంగ్రెస్ నిలిపివేసిందని ఆరోపించారు.మహిళలకు కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని సైతం ఎగవేసిందని, మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, హక్కులను కాపాడడంలో సీఎం విఫలమయ్యారని విమర్శించారు. రానున్న రోజుల్లో మైనార్టీలు పోరుబాట పడతారన్నారు. కాళోజీ కళాక్షేత్రం పేరును ఉర్దూలోసైతం అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీలు సాధించుకున్న షాదిఖానా నిర్మాణం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. మైనార్టీల మేలుకోరేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నయీముద్దీన్, సయ్యద్ మసూద్, ఇస్మాయిల్, ఖలీల్, తస్లీమ్, గౌస్ ఖాన్, అహ్మద్, అబీద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర సర్వే నిర్వహించాలి



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను ఏన్యుమరేటర్లు పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ ఫణిచంద్ర, ఎంపీవో రంజిత్‌కుమార్ అన్నారు. మండలపరిధిలోని 24 గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం మండల సూపర్వైజర్లు ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఎస్ఓ ప్రమోద్ కుమార్ సందర్శించి సర్వేతీరును పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఎన్యుమరేటర్ శ్వేత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం



నవతెలంగాణ-ఆత్మకూరు

జాతీయ పత్రిక దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టులు సోయబుల్లా ఖాన్, గౌరీ లంకేష్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ముదిగిరి ఓదేలు హాజరై మాట్లాడుతూ పత్రికారంగంలో నైతికవిలువల్ని పెంపొందించేందుకు, నిజాయితీ, ఖచ్చితత్వం, సమానత్వం వంటి అంశాలను ప్రోత్సహించేందుకు ఒక అవకాశం అన్నారు.సమాజానికి నిజమైన సమాచారాన్ని అందించటం, అర్థవంతమైన అభిప్రాయాలను వ్యక్తం చేయటం, సమాజంలోని అంశాలను ప్రశ్నించడమని వీటి ద్వారా జర్నలిస్టులు తమ బాధ్యతను నిర్వహించాలని తెలిపారు. బహుజన అంబేద్కర్‌వాది పెరుమాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు విధివిధానాలు పాటిస్తూ సామాజిక విలువలను పాటిస్తూ వాటి అభివృద్ధికి మీవంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సయ్యద్ వలి, వీర్లా విద్యా సాగర్, అర్షం మధు, వంగేటి ప్రభాకర్, చంద్ర మొగిలి, కోటా సందీప్, కొలగాని నరేష్, పెరిమాండ్ల కొర్నేల్, నిమ్మల స్వప్న, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములను అన్యాక్రాంతం కానివ్వం



నవతెలంగాణ-ధర్మసాగర్

ఉద్యమాలు చేసైనా అటవీ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు ప్రభుదాసు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నాలుగు మండ లాల మధ్య ఉన్న ఇనుపరాతి గుట్టలు, 3950 ఎకరాల అటవీశాఖ భూమిపై కొందరు కన్నేసి, కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాజయ్య ప్రెస్‌మీట్ పెట్టడంతో దానిని జీర్ణించుకోలేక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరులు, రాజయ్యపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిని బీఆర్ఎస్ తరపున ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హద్దులు నాటి ఫారెస్ట్ భూమిని కాపాడాలన్నారు. అనంతరం సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటివరకు, కార్యకర్తల వెంబడిఉండి కార్యకర్తలను, నాయకులను చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యకి దక్కుతుందన్నారు.ఇలాంటి నాయకుడు ముందు ప్రభుత్వ భూములు కాజేస్తుంటే ఊరుకునేది లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యురాలు విభేదా లాల్ మహమ్మద్, మాజీ మండల అధ్యక్షుడు సోంపల్లి కరుణాకర్, నాయకులు బొడ్డు ప్రతాప్, తోకలలక్ష్మిఅనంతపురం కామేష్, మాచర్ల సుదర్శన్, బొక్క దయాకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రొండ్ల దక్షరెడ్డికి ప్రతిష్టాత్మక బాలకళారత్న అవార్డు



నవతెలంగాణ-సుబేదారి

12వ పిల్లల కూచిపూడి డాన్స్ ఒలింపియాడ్ 2024లో ప్రతిష్టాత్మక బాలకళారత్న అవార్డును రొండ్ల దక్షరెడ్డి అందుకున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 14 నుండి 16 వ తేదీ వరకు మూడు రోజులుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి కూచిపూడి నృత్యకారులకు గుంటూరు బాలకళా వేదికపై కాజా సత్యవతి దేవి, లక్ష్మి నరసింహారావు స్మారకంగా అన్నమయ్య కళావేదికలో వ్విట్, నంబూరు, గుంటూరులో ఘనంగా నిర్వహించారు. గురువు బొంపెల్లి సుధీర్‌రావు విద్యార్థులు ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి అందుకున్న రొండ్ల దక్ష రెడ్డి హనుమకొండ కనకదుర్గ కాలనీకి చెందింది. రొండ్ల దక్షరెడ్డిని ప్రతిష్టాత్మకమైన బాల కళారత్న అవార్డు తో సత్కరించి జ్ఞాపిక, అవార్డు, సర్టిఫికెట్లను అందించారు.

గ్రూప్ -3 పరీక్షకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు ప్రత్యేక బస్సులు నవంబర్ 17, 18 తేదీలలో నడుపుతున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.గ్రూప్-3 పరీక్ష రాయబోయే అభ్యర్థులు సమయానికి తమ పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా అన్ని బస్ స్టేషన్లలో మే హెల్ప్‌యు విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పరీక్ష రాసే అభ్యర్థుల కొరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారన్నారు.

అలాగే నగరంలోని అన్ని ముఖ్య కూడళ్ల వద్ద వాలంటీర్లను కూడా నియమించడం జరిగింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సులభంగా పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రూప్-3 పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

జూనియర్ కళాశాల శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

విద్యార్థుల మానసిక ఎదుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ. 3.25 కోట్లతో నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మంత్రి ప్రభాకర్ శ శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే పిల్లల్లో నేర్చుకునే ఉత్సాహం ఉండాలని, టీచర్లు పిల్లలతో మమేకమై మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుక్కినే సంతాజి, గోలి రాజేశ్వరరావు, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, ముప్పు మహేందర్, హింగే శ్రీకాంత్, తదితరులున్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

- వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కనుమరుగు ఖాయం
- టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నయాంనగరలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండ సురేఖ, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. 11 నెలల ప్రజా ప్రభుత్వ పనితీరుపై ఈ నెల 19 తేదీన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ స్టేడియంలో నిర్వహించే 'ఇందిరాశక్తి' సభ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంకానున్న కాళోజీకళాక్షేత్ర కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇందిరామహిళా శక్తి సభలో ప్రజలను, పార్టీ కార్యకర్తలను సంసిద్ధులను చేయాలనేది ముఖ్య ఉద్దేశ్యం. రాణిరుద్ర మదేవి ఏలిన ఖిల్లా ఓరుగల్లులో జిల్లాలో మొట్టమొదటి విజయోత్సవ సభ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిర్ణయించుకుందన్నారు. గడిచిన 11నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్నామని క్షేత్రస్థాయిలో మనపనీతిరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షం సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నప్పటికి నిజమైన లబ్ధిదారులకు ప్రజాప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యం చేరుతుందన్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. సీఎం పర్యటనలో వరంగల్ నగరానికి అభివృద్ధివరాలు, కీలక ప్రకటనలు చేయనున్నారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, ప్రభుత్వవిప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్.నాగారాజు, గండ్ర సత్యనారాయణరావు, డాక్టర్ మురళీనాయక్, మేయర్ గుండు సుధారాణి, పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పైడాకుల అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్, ఇంద్ర సేన రెడ్డి, బొల్లపల్లి రమేష్ బాబు, లోకిని సంపత్, వెంకటేష్, వీసం సురేందర్ రెడ్డి, దయాకర్, వీరామల్ల రంజిత్ రెడ్డిలు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-3 పరిక్ష నిర్వహించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

పకడ్బందీగా గ్రూప్-3 పరీక్ష నిర్వహించాలని హనుమకొండ అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 17, 18 న జరిగే గ్రూప్ -3 పరిక్ష కేంద్రాల చీఫ్‌సూపరింటెండెంట్లు, రూట్ అధికారులు , డిపార్ట్‌మెంట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో తమకు కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయా ? లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో సమకూర్చుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రంలో నిరంతర విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పరీక్షరాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరం ఉన్న వారికి స్క్రైబ్‌లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రతిఒక్క రూట్‌అధికారులు తమకు కేటాయించిన రూట్‌లో పరీక్ష ప్రశ్నపత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఎదురైనా వెంటనే సంబంధించిన అధికారులకు తెలపాలన్నారు. ప్రతీఒక్కడిపార్ట్‌మెంట్ అధికారులు పరీక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు, పాన్ కార్డు లేదా ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపుకార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.

కేంద్రంలో ఉన్న ఐడెం టికల్ అధికారులు సరైన సమయంలో బయె మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే తమ పైఅధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు.

ఈ సమావేశంలో ఆర్‌డిఓ రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఎఓగౌరీశంకర్ సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, లోకల్‌రూట్, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
- ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల ముందు విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆ ధ్వర్యంలో ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడు తున్నా ముఖ్యమంత్రిలో కనీసం స్పందన కరువైందన్నారు.

రాష్ట్రంలో రూ. 8 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా రన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలో అనేకమైన సమస్యలుకూరుకుపోయాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, మల్లేష్, భరత్, అజయ్, సాయికుమార్, సందీప్, ప్రశాంత్, రాహుల్, సూరత్ తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ డంపింగ్ యార్డ్ నుండి ప్రజలకు రక్షణ కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన రాంపూర్‌లో చెత్త డంపింగ్‌యార్డ్ నుండి ప్రజలను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. శనివారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాంపూర్‌లోని చెత్త డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన అనంతరం చుక్కయ్య మాట్లాడుతూ ప్రతిరోజు 300 మెట్రిక్ టన్నుల చెత్తను ఇక్కడికి తరలిస్తుండగా, దానిని రీసైక్లింగ్‌చేసే యంత్రాలు సరిగా పనిచేయకపోవడం, చెత్తఎక్కువగా తరలించడం వలన దానికి అనుగుణంగా మిషన్లసంఖ్య లేకపోవడం రీసైకిలింగ్ ఆగిపోవడంతో చెత్త గుట్టలుగాపేరుకపోతుందని, దానివలన మంటలు ఏర్పడి చుట్టుపక్కల గ్రామాలైన మడికొండ, రాంపూర్, సాయిపేట, పెండ్యాల తదితర గ్రామాల ప్రజలు పొగబారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో దీని నుండి ప్రవహించే నీరు కలుషితమై నల్లగామారి చెరువుల్లో కలవడం వలన ఆ నీటిని తాగిన ప్రజలు, జంతువులు రోగాల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ దేశాల మాదిరిగా చెత్తను రీసైకిలింగ్ చేసి సేంద్రియ ఎరువుగా మార్చేటువంటి సదుపాయాన్ని ఇక్కడ కల్పించాలని, ఆ విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని చెత్త డంపింగ్ యార్డ్ నుండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, సంటి రవి, తొట్టే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు పత్రికలు

కేయూ జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల పక్షాన నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ చెప్పారు. కేయూ జర్నలిజం విభాగంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ఎప్పుడు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై దృష్టి పెడతాడన్నారు. ఇది ఒక విలేకరిగా వారి బాధ్యత అని,సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలపై రాస్తున్న కథనాలు జీర్ణించుకోలేని పాలకులు భౌతిక దాడికి దిగడం ముమ్మాటికి అది సమాజం పై దాడే అన్నారు .



ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు శ్రీకాంత్ యాదవ్, కంజర్ల నర్సింహా రాములు, వంగాల సుధాకర్, మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెల్లో పేదలకు అందని వైద్యం

- మధ్యాహ్నం వరకే పల్లె దవాఖానాలు
- విధుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-కమలాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికి ఉచితవైద్యం అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో పల్లెదవాఖానాలు ఏర్పాటు చేసినా పేదోడికి వైద్యం అందని ద్రాక్షగానే ఉంటుంది. ప్రతి పేదవాడికి వైద్యం అందడం కోసం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినా బాధ్యతగా వ్యవహరించాల్సిన వైద్యులు విధి నిర్వహణను విస్మరిస్తుండడంతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఇల్లు, ఒళ్లు గుళ్ల చేసుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా మండలంలోని గూడూరు గ్రామంలో ఉదయం 10గంటలైనా పల్లె దవాఖాన తలుపులు తెరుచుకోక పోవడమే. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో డాక్టర్లు తాము వచ్చిందే సమయం, చేసిందే వైద్యం అన్నట్లు ఇష్టానుసారం నడుచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కమలాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 9 సబ్ సెంటర్లలో ఇదే పరిస్థితి ఉన్నదని మండల ప్రజలుచర్చించుకుంటున్నారు. సమయపాలన పాటించకుండా మధ్యాహ్నం వరకే ఉద్యోగం ముగించుకొని వెళ్ళిపోతున్నారనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. ఏది ఏమైనా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాల్సిన డాక్టర్లు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమగ్ర సర్వే గడువులోగా పూర్తి చేయాలి

- హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యాలత



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జెడ్పీ సీఈఓ విద్యాలత ఆదేశించారు. శనివారం మండలంలోని నాగారం, పెంబర్తి గ్రామాల్లో ఇంటింటా సర్వేను పరిశీలించి సర్వే అధికారులకు సూచనలు చేశారు. ప్రతి ఎన్యూమరేటర్ ప్రభుత్వఆదేశాల మేరకు తప్పనిసరిగా ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి, సభ్యుని సంతకం తీసుకోవాలని తెలిపారు.ఎన్యూమరేటర్లు చిత్తశుద్ధితో సమగ్ర ఇంటింటి సర్వే లక్ష్యాన్ని నెరవేర్చాలని, గడువులోగా తమకు ఇచ్చిన కుటుంబాల వివరాలను నమోదు చేసి అందజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీవో కర్ణాకర్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, పెంబర్తి పంచాయ కార్యదర్శి హేమలత, ఎన్యూమరేటర్ చాతల్ల సదానందం, నాగారం గ్రామ కార్యదర్శులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన జాతికి సీఎం క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గిరిజన జాతిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి గిరిజనజాతికి క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం హంటర్‌రోడ్ లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనపై గిరిజన జాతి బిడ్డలను చిత్రహింసలకు గురిచేసి వారిని జైల్లోపెట్టడం సరైనపద్ధతి కాదన్నారు. ప్రభుత్వఅధికారులపై దాడికి పాల్పడ్డారని కక్షపూరితంగా వ్యవహరించి అణచివేసే ప్రయత్నం చేస్తున్న సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళా జ్యోతి అనే గర్భిణీ స్త్రీపై జరిగిన పరిణామాలపై గిరిజన జాతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ పేరుతో సీఎం తన బావమరిదికి గిరిజన భూములను కట్టబెట్టడం ఇంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిహెచ్ నాయకులు బానోతు నరసింహ, సునావత్ నరసింహ, బోడ కిషన్, ప్రేమ్‌నాయక్, వెంకట్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగ అరెస్టు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పార్కింగ్‌చేసి ఉంచిన ఆటోను దొంగిలించి ధర్జాగా నగరంలో తిరుగుతున్న దొంగను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 5న మడికొండ గ్రామానికి చెందిన భూక్యా రాజేష్ అనే వ్యక్తి కిరాణ సరుకుల కోసం తన ఆటోలో కాజీపేటకు వచ్చి దుకాణం పక్కనే పార్కింగ్ చేసి సామాగ్రిని కొనుగోలు చేసి తిరిగి వచ్చేసరికి అక్కడ ఆటోకనిపించలేదు. దీంతో వెంటనే కాజీపేట పోలీసుస్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదుచేశారు. కాజీ పేట ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి ఆదేశాలమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో శనివారం కడిపికొండ బ్రిడ్జీ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఓ ఆటో డ్రైవర్ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా ఎస్ఐ, పోలీసులు ఆపి విచారించి చోరీకి గురైన ఆటోగా నిర్ధారించారు. దీంతో తాను ఈ ఆటోను దొంగిలించానని ప్రస్తుతం విక్రయించేందుకు వెళుతున్నట్లు కమలాపూర్‌కు మాటేటి రమేష్ తెలపడంతో అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన కార్పొరేటర్ మామిండ్ల రాజు



నవతెలంగాణ-సుబేదారి

టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను జీడబ్ల్యుఎంసీ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ కు వచ్చిన సందర్భంగా పీసీసీ చీఫ్‌ను మామిండ్ల రాజు కలిసి శాలువాతో సన్మానించారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు : మండలంలోని పెంచికలపేట మాజీ సర్పంచ్ మందపెల్లి ప్రసాద్ తండ్రి మందపెల్లి రాజమల్లు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ద్వారా అందజేయడం జరిగింది. వారి వెంట పార్టీ గ్రామఅధ్యక్షులు లింగన్న, కృష్ణంరాజు, మంగ రాజు, రాయరా కుల శంకర్, రాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం నవంబర్ 17, 2024

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలుంటే చెప్పండి : ఎస్సై కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికీ తీసుకురావాలని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ అన్నా రు. శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని శుభ్రపరచి ఉంచాలని, రైతులకు అవస రమైన మౌలిక సదుపాయాలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు కల్పిస్తారని అన్నారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ధాన్యం కాటాలు, లోడింగ్, వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడకూడదని అన్నారు. రైతులు తొందరపడి దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

3వ రోజు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్ర గ్రంథాలయం ములుగు నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా 3వరోజు శనివారం గ్రంథాలయ పితామహుడు ఎస్వీ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. తదుపరి ములుగు జిల్లా ప్రముఖ కవులతో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రముఖ కవి దుర్గం సూరయ్య సభ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో కవులు కే.సాదయ్య, కొండే శ్రీనివాస్,చల్లగురుకుల రాజు, ఇ.లెనిన్, ఎండి హమీద్, ఎస్ నాగేందర్, ఎస్ రాజమౌళి, బైకానీ రాజు, వేములపల్లి కుమార్ స్వామి పాల్గొన్నారు. తదుపరి దుర్గం సూరయ్య జనరల్ హ్యాండ్ బుక్ నువ్వు ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమం కు సీనియర్ అసిస్టెంట్ ఎస్.నిఖిల్, గ్రంథపాలకులు బి సమ్మక్క, కంప్యూటర్ ఆపరేటర్ బి.రాకేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడ.. జాడ ఏదీ ?

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు
కనిపించని క్రీడా పరికరాలు
రూ.లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
ఆటలకు దూరంగానే క్రీడాకారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని, క్రీడలకు పెద్దపీట వేయాలని, ఆటలతో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో పల్లెల్లో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గ్రామానికోకటి కేటాయించి..ఈ మేరకు రూ.లక్షల్లో నిధులు మంజూరు చేసి మైదానాలను సిద్ధం చేశారు. ఆతరువాత వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. మైదానాలు పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. ప్రహరీలు లేక, క్రీడా పరికరాలు కనిపించక అలంకారప్రాయంగా మిగిలాయి. ఫలితంగా గ్రామీణ క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారు.

మల్హర్‌రావు మండలంలోని మొత్తం 15 పంచాయతీలకుగాను 15చోట్ల గత ప్రభుత్వ హయాంలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఆడుకునేందుకు కావాల్సిన స్పోర్ట్స్ మెటీరియల్ ఎస్ఆర్జీఎస్ కింద ప్రతి పంచాయతీకి అందజేశారు. కానీ, నిర్వహణ కరువై మైదానాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో వీటిని ఉపయోగించే వారు లేక పిచ్చిమొక్కలు మొలిచాయి. తాగుబోతులకు అడ్డాగా మారుతున్నాయి.చాలా గ్రామాల్లో మైదానాలు దూరంగా ఉండడంతో ఉపయోగించుకోలేక పోతున్నట్లు యువకులు చెబుతున్నారు. వచ్చిన స్పోర్ట్స్ మెటీరియల్ తో ఖాళీ స్థలాల్లో ఆడుకుంటు న్నారు. గ్రామాల్లో ప్రహరీల నిర్మాణం లేకుండానే చుట్టూ మొక్కలు నాటి వదిలేశారు. తరచూ క్రీడా పోటీలు నిర్వహిస్తే ఈ మైదానాలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండల పరిధి ఆన్‌సాన్ పల్లి, మల్లారం, నాచారం, మల్లంపల్లి తదితర గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు నిరుపయోగంగా దర్శనమిచ్చాయి. గ్రామాలకు కిలోమీటర్ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో యువత అక్కడికి వెళ్లడం లేదు. క్రీడా ప్రాంగణాల్లో చెట్లు, గడ్డి మొలిచినా అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంగణాల్లో బిగించిన సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు ఆపహరించుకెళ్లారు.

ఆటలు లేక వెలవెల..

మండలం లోని 15 పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మించారు. ప్రభుత్వ భూములు, పార్కు స్థలాల్లో అట్టహాసంగా ఏర్పాటు చేశారు. ప్రాంగణం కోసం రూ.31 వేల నుంచి రూ.70 వేల వరకు కేటాయించారు. నిర్మాణం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు వాటిలో ఆటలు ఆడిన దాఖలాలు లేవు. ప్రహరీలు లేకపోవడంతో ఆట స్థలాలకు కనీసం రక్షణ లేకుండా పోయింది.క్రీడాప్రాంగణాలన్నీ వెలవెలబోతున్నాయి. లక్ష్యం బాగున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.



పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ- ములుగు

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందడంలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న సూపర్వైజర్స్ , ఆరోగ్య కార్యకర్తలకు(మగ) శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్‌కుమార్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకులు సరైన పనితీరును అవలంబించకపోతే చర్యలు ఉంటాయని తెలిపారు. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి వారంలో బుధ ,శని వారాలలో జరుగు టీకా కార్యక్రమంలో పిల్లలకు టీకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు ఎక్కువగా అయ్యేటట్లు చూడాలని సూచించారు. అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం వచ్చే ఫిబ్రవరి వరకు పూర్తి చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. టీబి రోగుల గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, ఏఎంఓ దుర్గారావు, డీపీ హెచ్ఎంఓ శకుంతల, డిపిఎం సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి సాంబయ్య, నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ వినోదర్, పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ -ములుగు

వెంకటాపూర్ మండలంలోని ఇంచన్ చెరువుపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె కొమరయ్య పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని పాల దిగుబడి పెంచి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. పశు పోషణను మరింత లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 75 దూడలకు నట్టల నివారణ మందులు, 124 పశువులకు గర్భస్రావ్యాధి నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్రులు శ్రీ శ్రీనివాస్, సత్తి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇంచన్ చెరువుపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



సమ్మయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్

మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

బండ సమ్మయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. శనివారం పస్రా గ్రామానికి చెందిన బండ సమ్మయ్య గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి, రూ.5000 ఆర్థిక సహాయాన్ని, 50 కేజీల బియ్యం అందజేసి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, దేపాక కృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు సునిత, గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను, యనమద్దిని శ్రీనివాస్, భూక్య సుమలత, గొంది కిరణ్, కిరణ్, సాంబయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలను ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 75 జంటలు వ్రతంలో పాల్గొనగా ఆలయ కమిటీ తరపున పూజా సామాగ్రిని ఉచితంగా అందించారు. అర్చకులు నాగేశ్వరావు శర్మ మణికంఠ శర్మ పూజలు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఈ సారి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం పట్ల కమిటీ సభ్యులు సంతోషంవ్యక్తం చేశారు. కమిటీ నిర్వాహకులు తాడూరి దీనబంధ స్వామి, పెండ్యాల సంతోష్ కత్తెర శ్రీను, బాల్య ప్రసాద్, ఇరుసవడ్ల బిక్షపతి, చెన్న రాంబాబు, మంచోజ్ వెంకటేశ్వర్లు, ఇరుసవడ్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఢీకొన్న ద్విచక్ర వాహనాలు... వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని రోహిర్ గ్రామానికి సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే... శంకరాజపల్లి గ్రామానికి చెందిన హరి సాయి, మండల కేంద్రంలోని ఓడవాడ ప్రాంతానికి చెందిన గగ్గూరి నాగేశ్వరరావు(40) ద్విచక్రవాహనాలపై ఎదురెదురుగా వేగంగా వస్తూ ఢీకొన్నారు. కాగా నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందగా హరిసాయికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని ఎంజిఎంకు తరలించారు. నాగేశ్వరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సుమలత, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. అతని మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో హద్దు రాళ్లను తొలగింపు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు
తహసీల్దార్ సత్యనారాయణస్వామి

నవతెలంగాణ-గణపురం



మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధి పరకాల భూ పాలపల్లి ప్రధాన జాతీయ రహదారి పక్కన 205,206 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములలో భూ కబ్జాదారులు ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు శనివారం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో నాయబ్ తహసిల్దార్ భాస్కర్, ఆర్ఐ రహమద్ పాషా రెవెన్యూ సిబ్బంది కలిసి కబ్జా స్థలాన్ని పరిశీలించారు. భూ కబ్జా దారులు ప్లాట్లుగా తయారు చేసిన స్థలాన్ని డోజర్ సహాయంతో తొలగించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా తహసీల్దార్ సత్యనారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించినట్టయితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లిలో శని వారం పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు దేశాభివృద్ధిలో-గ్రంథాలయాల పాత్ర, నిరుద్యోగం- ఉపాధి కల్పన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి హాజరై మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలన్నారు. తద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. పుస్తక పఠనంతో పాటు దిన పత్రికలు కూడా చదవాలని సూచించారు. అనంతరం పుస్తకపఠనంపై ప్రతి జ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పిఓ వీరభద్రయ్య, వివిధ పాఠ శాలల ఉపాధ్యాయులు రహీంపాషా ,శేఖర్, క్రాంతి కుమార్, కల్పన, గ్రంథాలయ సిబ్బంది టీ.చంద్రమౌళి, ఈ. శారద, పి. రవీందర్, బి. రాకేష్, కె.మంజుల, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

లోన్ పేరిట మోసం... మహిళపై కేసు

నవతెలంగాణ-మహాదేవపూర్

లోన్ ఇప్పిస్తానని పలువురిని మోసగించిన మహిళపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కే ప్రవీణ్ కుమార్ శనివారం తెలిపారు. పరకాల గ్రామానికి చెందిన మహిళ రుద్రమ రజిని రూ.10లక్షల లోన్ ఇప్పిస్తానని, అందుకు 10మంది గ్రూప్ సభ్యులు కావాలని మహాదేవపూర్‌కు చెందిన 9 మందిని గ్రూప్ సభ్యులుగా చేర్చుకుంది. ఒక్కొక్కరి వద్ద రూ.3000 మొత్తం 27 వేల రూపాయలను 2నెలల క్రితం తీసుకుంది. అనంతరం లోన్ ఇప్పించక పోవడంతో మోసపోయామని గ్రహించారు. 9మంది సభ్యులలో ఒకరైన చింతకుంట్ల నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేయగా రుద్రమ రజినిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కేటీకే -6 గనిని సందర్శించిన జీఎం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియా కేటీకే -6 గనిని భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచించారు.




జర్నలిస్టులకు ఘన సన్మానం

నవతెలంగాణ-గణపురం

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం చేశారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికయులు తాళ్లపెల్లి సమ్మయ్య గౌడ్, తాళ్లపెల్లి యాదగిరి గౌడ్, దూలం కుమారస్వామి గౌడ్, గట్టు రవీందర్, బత్తిని విష్ణు, పైడిమల్ల నరేష్, బూర రమేష్, కొముర్రాజు రమేష్, కుక్కముడి బాబు, పసునూటి శంకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్, గణప సముద్రం చైర్మన్ మల్లవేణి రాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కొంతం గణపతి ముదిరాజ్, మండల యూత్ అధ్యక్షులు అల్లం రవీందర్ ముదిరాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు, రేపు జరుగనున్నగ్రూప్-3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... విధులు నిర్వహించే అధికారులు ఉద యం 7గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలలో 3707 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 05, స్పెషల్ స్క్వాడ్ 02, రూట్ ఆఫీసర్స్ 06,జాయింట్ రూట్ ఆఫీసర్స్ 06,చీఫ్ సూపరిన్టెండెంట్లు 17, పరిశీలకులు 17, శాఖ అధికారులు 17, అభ్యర్థుల గుర్తింపు, హాల్ టికెట్ తనిఖీ అధికారులు 35 మందిని నియమించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు టిజిపి ఎస్సి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఉద్యోగ సాధనకు చాలా కష్టపడి సన్నద్ధం అయ్యారని, ఎ లాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా నిష్ప క్షపాతంగా పరిక్ష రాయాలని సూచించారు. 17వ తేదీ ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అను మతిస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యా హ్నం 2.30గంటల సమయం దాటితే అభ్యర్థు లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని, గేట్లు మూసేయ్యాలని తెలిపారు. 18వ తేదీ పరీక్షకు 8.30 నుండి పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్థులకు అను మతిస్తారని, 9.30 గంటల తదుపరి గేట్లు మూ సేయ్యాలని ఆదేశించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని తెలిపారు. అభ్య ర్థులు బయోమెట్రిక్ హాజరు ఇవ్వాలని సూచించా రు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురు షులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చే యాలని తెలిపారు. అనంతరంపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పేర్కొన్నారు. జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని, 750 మంది పురుషులు, 1422 మహిళలు, ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి పరీక్షకు హాజరవుతున్నారని అన్నారు. పరీక్షల పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్, రీజినల్ కోఆర్డినేటర్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గు రు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరెంట్లు, అబ్జర్వర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, ప్రెస్కింగ్ స్టాఫ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 17వ తేదీ ఉదయం10.00 గంటల నుండి 12.30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 3.00గంటల నుండి 5.30గంటల వరకు రెండవ పేపర్ ఉంటుంది. 18వ తేదీ ఉదయం 10.00గంటల నుండి 12.30గంల వరకు మోడల్ పేపర్ ఉంటుందని అన్నారు. పరిక్ష సమయం నకు హాజరగుటకు ప్రత్యేకంగా హనుమకొండ నుండి 4, ఏటూరు నాగారం నుండి 4 బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ బందో బస్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ విధిస్తూ మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.

రోగుల సంరక్షణ పట్ల నిబద్ధత సూచించేదే 'తెల్ల కోటు'

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



వైద్యులు, వైద్య విద్యార్థులు ధరించేటువంటి తెల్ల కోటు రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతను సూచిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగిన వైద్య విద్యార్థులకు తెల్లకోటు వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ.. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు వైద్య విద్యార్థులు శ్రీకారం చుట్టాలని సూచించారు. తెల్లటి కోటు కృషి, అంకితభావం, అభిరుచిని సూచిస్తుందన్నారు. వైద్య వృత్తి నైపుణ్యం, నైతికత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఇక్కడ జరుపుకుంటున్న తెల్లకోటు వేడుక వైద్య విద్యార్థుల జీవితాల్లో మరిచిపోలేని రోజు అన్నారు. తెల్లకోటు వేడుకలు ఆరోగ్య సంబంధ రంగాల్లో ఆనవాయితీగా మారిందన్నారు. వైద్య విద్యార్థులు జీవితంలో గొప్ప డాక్టర్లుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ప్రొఫెసర్ వెంకటేశం, వంద పడక ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ దివ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్‌తోపాటు ప్రొఫెసర్లు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం వేగం పెంచాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో వేగం పెంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో పైళ్ల శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశాలలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తయినా రైతు భరోసా ఇవ్వడంతో కాలయాపన చేస్తున్నదన్నారు. ఆర్ఓఆర్ చట్టం ముసాయిదాపై లోతుగా చర్చించి కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకురావాలని సూచించారు. హామీల అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించినస్థాయిలో ఆరోగ్యశ్రీ పథకం అమలు కావడం లేదన్నారు. పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం, పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో పలు పథకాలు అమలుకు నోచుకోవడంలేదన్నారు. రూ.31వేల కోట్ల రుణమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని ప్రకటించి మూడు విడతలుగా 21.66 లక్షల మంది రైతులకు 18,540.24 కోట్లు మాత్రమే ఇచ్చి నిబంధనల కారణంగా మరికొందరికి రుణమాఫీ జరగలేదని వివరించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రజల సమస్యలపై చర్చ అంతంత మాత్రంగానే జరిగిందన్నారు. అర్థవంతమైన చర్చలకు శాసనసభ వేదికగా ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకులు పైండ్ల శాంతికుమార్, మామిడాల సమ్మి రెడ్డి, పరామండ్ల రాజయ్య,పెంట రవి,కోరిమి సుగుణ,సోతుకు ప్రవీణ్ కుమార్, రాజయ్య, నభీ, చంద్రమొగిలి, కుమారస్వామి, జోసెఫ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బుస్సాపూర్ వంతెన నిర్మాణానికి స్థల సేకరణ సర్వే

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని బుస్సాపూర్ వంతెన నిర్మాణానికి శనివారం పంచా యతీరాజ్ అధికారులు స్థల సేకరణ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు కూడా స్థల సేకరణ ప్రదేశంలో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బుస్సాపూర్ నుండి దుంపలగూడెం వరకు వంతెన,రహదారి నిర్మాణ పనులకు సుమారు రూ.13కోట్లు వెచ్చించినట్టు చెప్పారు. రూ.ఆరున్నర కోట్లతో వంతెన పనులు, ఆరున్నర కోట్లతో రహదారి నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. వర్షాకాలంలో లక్నవరం మత్తడి పోసిన సమయంలో రోజుల తరబడి నెలల తరబడి వ్యవ సాయపనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడే వారమని అన్నారు. చల్వాయి గోవిందరావుపేట దుంపలగూడెం మీదుగా సుమారు 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వచ్చేదని అన్నారు. మా ఇబ్బందులను గుర్తించి వంతెన, రహదారి పను లకు నిధులు కేటా యించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి సీతక్క స్పందించి నిధులు మంజూరు చేయించిం దన్నారు. ఆటంకం లేకుండా ప నులు నడిచేలా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పాశం మాధవరెడ్డి, మాజీ ఉప ఉప సర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాయం యాదగిరి, అధికారులు సురేష్ నాయుడు, వివేక్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షునికి ఘన స్వాగతం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

త్వరలో వరంగల్‌లో నిర్వహించబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు వెళ్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ బైపాస్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు శనివారం ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాలమల్లారెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, పార్టీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, జిల్లాలోని 3 నియోజకవర్గాల్లో ఉన్న వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విదేశాలలో ఉన్నత చదువుల కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి బి. రవీందర్ శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నతచదువులు అభ్యసించేందుకు ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు ఐఈఎల్‌టిఎస్, జీఆర్ఈ, టిఓఈఎఫ్ఎల్ పరీక్షలకు మైనరిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఉచిత కోచింగ్ అందిస్తున్నందున జిల్లాలోని అర్హత కలిగిన మైనార్టీ అభ్యర్థులు విద్యాపత్రాల జిరాక్స్ కాపీలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు, జామియా నిజామియా కాంప్లెక్స్, గుంఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లను చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాల కొరకు 040-23236112 సెల్ నెంబర్ కానీ, ఈ మెయిల్ directormscccctelangana @gmail.com ద్వారా సంప్రదించవచ్చునన్నారు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనార్టీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాంబాబు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాజకీయాల్లో క్రియాశీల నేతగా, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘ న్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్ర ధాన అనుచరులు, రఘునాథపల్లి మండలం మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నేత మారుజోడు రాంబాబు జిల్లా గ్రం థాలయసంస్థ చైర్మన్‌గా నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. నామినేటెడ్ పదవుల కోసం పదినెలలుగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ ద్వితీయ శ్రేణినేతలకు మంచి రోజులు రాబోతున్నాయంటూ ప్రభుత్వం సంకేతాలిచ్చిన నేప థ్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీఠం దక్కింది.. ఈ మేరకు పార్టీ శ్రేణులు, అభి మానులు శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం

నవతెలంగాణ-లింగాలఘణపురం

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఘన స్వాగతం పలికారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశ సభ పర్యవేక్షణ కోసం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ పర్యటనలో భాగంగా జనగామ మీదుగా వెళ్తున్నారు. డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నెల్లుట్ల బైపాస్ వద్ద జనగామ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధనకు డాక్టర్ రాజయ్య పదవీత్యాగం



నవతెలంగాణ-లింగాలఘణపురం

స్వరాష్ట్ర సాధన కోసం డాక్టర్ రాజయ్య అధికార కాంగ్రెస్ పార్టీని ఎన్నో ఏళ్లుగా వేచి చూసిన తర్వాత వచ్చిన ఎమ్మెల్యే పదవిని తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలు చూసి చలించి వాటిని తృణప్రాయంగా వదిలేసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలిచిన చరిత్ర ఆయనది అని బీఆర్ఎస్ నాయకులు భాగ్యలక్ష్మి, శేఖర్, వీరయ్యలు అన్నారు. శనివారం మండలం కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నువ్వు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత నీ రాజకీయ భవిష్యత్తు కోసం, నీ స్వార్థం కోసం టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చావు అన్నారు. నీకు ఎమ్మెల్యే టికెట్ నీ బిడ్డకు ఎంపీ టికెట్ ఇస్తే నీ స్వార్థం కోసం నీ బిడ్డ భవిష్యత్తు కోసం నిన్ను గెలిపించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను మోసం చేసి కనీసం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన నీచ చరిత్ర నీది అని విమర్శించారు.

శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



నవతెలంగాణ-పాలకుర్తి

హరిహరుల దివ్య క్షేత్రం శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం మహిళలు కార్తీక దీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-నర్మెట్ట

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు ఉపయోగించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.నేహ అన్నారు. శనివారం నర్మెట్ట మండలం మచ్చుపహాడ్ లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా గోపాల మిత్రులు ప్రభుత్వ వైద్యశాల వద్ద కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.

ఈ శిబిరంలో జనగామ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ జైపాల్‌రెడ్డి, సుభద్ర గోపాల మిత్రులు శ్రీనివాస్ ,నగేష్, పశుమిత్ర శ్రీలత,, స్థానిక విజయ డైరీ అధ్యక్షులు. నాగభూషణం రాజు కుమార్, అజయ్, రవి, పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-జనగామ



గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ - జిల్లా కేంద్రగ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ పతాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని, విద్యార్థులు అందరూ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ పెంపొందించుకున్న జ్ఞానం భవిష్యత్తు లో తప్పకుండా ఉపయోగ పడుతుందన్నారు. గ్రంథాలయాలలోని పుస్తకాల్లో అన్ని రంగాలకు సంబంధించిన జ్ఞానం ఉందన్నారు. వాటిని చదివి విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గుర్రం భూ లక్ష్మీ నాగ రాజు, గ్రంథాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు రామ చందర్ నాయక్, కృష్ణతో పాటు గ్రంథాలయ సిబ్బంది తదితర పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీడికల్ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కడియం



- ఆలయ పూర్వం వైభవానికి కృషి
- బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఉచిత భోజనం వసతి
- రూ.50లక్షలతో మౌళిక వసతుల ఏర్పాటు

నవతెలంగాణ-లింగాలఘనపురం

జీడికల్ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తా పూర్వం వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని జీడికల్లు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈనెల 19న స్వామివారి ఎదుర్కోలు, 20న కళ్యాణ మహోత్సవం, 21న రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గుట్టపైఉన్న గుండంను, కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను, భక్తుల కోసం నిర్మించిన చలువ పందిళ్లను, పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ అభివృద్ధి పనులను, సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో గోపి రామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ జీడికల్లు దేవస్థానం ఎంతో ప్రాశస్త్యం గలదని, గతంలో యాదగిరి గుట్ట కంటే జీడికల్లు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు భక్తులు అధికంగా వచ్చే వారన్నారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వసతిసౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఉచిత భోజన వసతికి కృషి చేస్తానన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసీపీ బీమ్‌శర్మ, ఇన్చార్జి తహసిల్దార్ ఆండాలు, డిపిఓ స్వరూప, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ వేణుమాధవ్, పీఆర్ డిఇ రవీందర్, ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.

28 వరకు ఓటర్ల జాబితాలో సవరణలకు అవకాశం

ఎలక్టోరల్ అధికారి అయేషా మస్రత్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కొత్తగా ఓటర్ నమోదుకు, జాబితాలో సవరణలకు ఈనెల 28 వరకు అవకాశం ఉందని ఎలక్టోరల్ అధికారి, ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి, ఐఏఎస్ అయేషా మస్రత్ తెలిపారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా, బీఎల్‌వోలు పోలింగ్ బూత్‌ల వద్ద కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని అన్నారు. పలు అంశాలపై బీఎల్ఓ లకు సలహాలు, సూచనలు చేశారు. 2025 జనవరి ఒకటి నాటికి 18ఏళ్లునిండే వారంతా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వెబ్ సైట్ eci. Govt.in ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రత్యేక అదనపు కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్



వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డీటీ సదానందం, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, సీహెచ్ వినీత్, ఆర్ఐ రవీందర్, బీఎల్ఓ లు మునిగాల రాణి, సీహెచ్. స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి దాతల చేయూత



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కర్రె శ్రీకాంత్ 15 రెండు సంవత్సరాలుగా బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతూ రెండుసార్లు బ్రెయిన్ ఆపరేషన్ చేసిన ఫలితం లేకుండా పోయింది. వైద్యులు మళ్లీ ఆపరేషన్ చేయాలని రూ.4లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడంతో నిస్సహాయస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమారుడికి వైద్యం ఖర్చులు భరించలేని తమ పరిస్థితిని తలుచుకుని తల్లిదండ్రులు బోరున విలపిస్తూ తమ కుమారుడి వైద్యంకోసం దాతలు ఎవరైనా ఆర్థిక సాయం అందించాలని ప్రాధేయ పడుతున్నారు. శ్రీకాంత్ పరిస్థితిని చూసిన గల్లి యువత మేము సైతం శ్రీకాంత్‌కు అండగా ఉంటామని సహాయం చేపిస్తామని ముందుకు వచ్చి, వివిధ సామాజిక మధ్యమాల ద్వారా పంపిన వీడియో క్లిప్పును అప్లోడ్ చేయగా అది చూసిన దాతలు ఫోన్ పే, గూగుల్ పేటీఎంలో ద్వారా తమవంతు సహాయ సహకారాలు అందించిన మొత్తం డబ్బులను రూ.61,550 లు శ్రీకాంత్ కుటుంబానికి అందజేసి మనోధైర్యం నింపారు. ఆపదలో ఉన్న కర్రె శ్రీకాంత్‌కు అండగా నిలిచి దాతృత్వాన్ని చాటినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదలు తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు శ్రీకాంత్ కుటుంబానికి అండగా నిలవాలని తమ వంతు సహకారాలు 9652700712 గల నంబర్ గూగుల్ ఫోన్ పే పేటియం ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలు ప్రభుత్వాలు అమలు చేయాలి

- 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాలను విజయవంతం చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా దేశరైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేసి, రుణ విమోచన చట్టం తేవాలి. హరిత విప్లవ పితామహుడు స్వామినాథ్ సిఫార్సులు పెట్టుబడికి అదనంగా 50శాతం కలిపి గిట్టుబాటు ధరల చట్టం చేయాలని. రైతు వ్యతిరేక చట్టం రద్దు కోసం పోరాటం చేసిన రైతు నాయకత్వం, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు



లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటల బోనస్, దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రైతు భూముల సమస్యలను పరిష్కరిస్తూ, ధరణి వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య, రైతన్న మండల అధ్యక్షు డు తాటికాయల కుమార్ ,కాల్వ రాజేందర్, నీలం సురేష్, గబట కొమురన్న, తదితరులు పాల్గొన్నారు.

కడియంకు ఎమ్మెల్యే పదవి బీఆర్ఎస్ బిక్ష



జెడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అభివృద్ధి కోసమే పార్టీ మారనని చెప్పానే.. ఏడాది కావస్తున్న.. నియోజక అభివృద్ధికి కడియం చేసే మార్కు ఎక్కడా..ని, కడియం నీకున్న ఎమ్మెల్యే పదవి బీఆర్ఎస్ పార్టీ బిక్ష అని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ తరపున పోటీచేసి గెలిస్తే, నియోజక వర్గ ప్రజలంతా హర్షిస్తారని జెడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి విమర్శించారు. నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మహేందర్ రెడ్డి, ఇనుగాల నర్సింహరెడ్డి, కనకం గణేష్, ప్రసాద్ బాబు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీగా చేసిన ఆరోపణలకు ఆ స్థాయిలో స్పందించాలి కానీ రెండో కేడర్ గా ఉండి, కనీసం వార్డు సభ్యులుగా గెలవలేని వారు కూడా మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై విమర్శలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రూపాయి జీతగాడనని గతంలో మాట్లాడి గతంలో మిలిటెంట్ల పుణ్యమాని గెలిచి ఆ వ్యవస్థను సర్వనాశనం చేసి ఆనాటి కాంగ్రెస్ సర్పంచ్‌లను సైతం ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర నీది కాదా ? అని వివరించారు. ఎన్‌కౌంటర్ కాబడిన కుటుంబాలతో చర్చకుసిద్ధమా ? అనిసవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు రాజయ్య పోటీచేస్తే తాను పోటీలో నిలవనని ఉత్త మాటలు చెప్పినది వాస్తవం కాదాని ధ్వజమెత్తారు. స్టేషన్ ఘనపూర్ ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం 1978నుంచి 1994వరకు స్థానికేతరులు ప్రజా మన్ననలతో అసెంబ్లీకి వెళ్లారని, 1994లో కడియం శ్రీహరి 30 యేండ్ల రాజకీయ అనుభవంలో టీడీపి అధ్యక్షుడిగా జలసాధన కమిటీ అధ్యక్షుడిగా వరద కాలువలు, గోదావరి జలాలు తేలేదని, మంత్రిగా 4 శాఖల్లో మార్కెటింగ్‌గిడ్డంగులు, విద్యాశాఖ, సాంఘీక సంక్షేమం, ఇరిగేషన్ శాఖల్లో పనిచేసి నియోజకవర్గంలో రైతుల ధాన్యం నిల్వచేసే గిడ్డంగి నిర్మించలేదని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఎందుకు చెయ్యలేదని, కనీసం డిగ్రీ కళాశాల ఏర్పాటు లేదని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లెదర్ పార్కు ఏర్పాటుతో దళితుల ఆర్థిక స్వావలంబన ఏం చేశావో ఒక్కసారి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆకుల కుమార్, ఇనుగాల నర్సింహరెడ్డి, మహేందర్ రెడ్డి, అక్కిరెడ్డి ఆగారెడ్డి, చల్లా చందర్ రెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, మునిగెల రాజు, మాతంగి దేవయ్య, కనకం గణేష్, పెంతల రాజ్ కుమార్, అశోక్, అన్వర్, ప్రసాద్ బాబు, మల్లేష్, గాదె రాజు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఈషా గ్రామీణ క్రీడోత్సవాలు

క్రీడల్లో ప్రతిభ కనబరచాలి : ఏసీపీ పార్థసారథి



నవతెలంగాణ-జనగామ

చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభాను కనపర్చాలని జనగామ ఏసిపి పార్థసారథి అన్నారు. శనివారం స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో ఈషా ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసినటువంటి 16వ గ్రామీణోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనగామ ఏసీపి పార్థసారధి, సీఐ దామోదర్‌రెడ్డి, జిల్లా యువజన, క్రీడ అధికారి వెంకటరెడ్డి,తెలంగాణ వ్యాయామ వి ద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ గోర్ సింగ్, గంగిశెట్టి మనోజ్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ క్రోత్సవాలలో భాగంగా నిర్వహించే క్రీడల్లో వాలీబాల్ జనగామ జిల్లాలోని 12 మండలాల నుంచి మొత్తం 25 టీంలు పాల్గొనడం జరిగింది. క్రీడాకారులు దాదాపు 200 వ్యాయమ విద్య ఉపాధ్యాయులు పదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో తమ ప్రతిభను చాటాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ సభ్యులు జలజ, జ్యోతి, రవి చందర్, శ్రీ ప్రియ, అనిల్, రోహిత్, రూప, ప్రణవ్, మొహినోద్దీన్, రణధీర్, గాయత్రి, సంతోష్, మహేశ్వరి, అనంతలక్ష్మి, భారతి సోనీ, శ్రీలత, సాయి రత్న తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-బచ్చన్నపేట

పద్మశాలీల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ నరేందర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మచ్చ నరేందర్ మాట్లాడుతూ పద్మశాలీలకు అండగా నిలుస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ నరేందర్‌కు నియామక పత్రం ఓ ప్రైవేట్ కార్యక్రమంలో అందజేశారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, బచ్చన్నపేటకు చెందినటువంటి పద్మశాలీనాయకులు మచ్చ నగేష్, వేముల బాలరాజు, కష్ణమూర్తి ,గణపురం వెంకటేష్, వేముల మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన చార్జీలు చెల్లించాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన చార్జీలు పెంచాలనిఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం రఘునాథపల్లి మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓకు అందజేశారు. రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన చార్జీలను పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు గదులలో ఫ్యాన్లు లేవన్నారు. లైట్స్ కూడా సరిగా లేవన్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం పూట భోజనం చేశాక తాగుదామంటే కనీసం త్రాగునీరు కూడా లేని దుస్థితి దాపురించిందనీ అన్నారు. అంతేకాకుండా మరుగుదొడ్లు కూడా సరిగా లేవన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థలోచేరాయని, ఎప్పుడు కులుతా యోనని విద్యార్థులు భయభ్రాంతులతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కందుకూరి వంశీ, తేజ, భైరపాక శివక్రిష్ణ, అఖిల్, శ్రీలక్ష్మి, శ్రీజ, నిషిత, ధనశ్రీలు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామ చంద్ర స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ను స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుమాధవ్, డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏడీఈ అనిల్, ఏఈ నరసింహారెడ్డి, లింగాల ఘనపూర్ స్టాఫ్ పాల్గొన్నారు.

బండనాగారంలో శివపార్వతుల కళ్యాణం..

నవతెలంగాణ-బచ్చన్నపేట



బండనాగారంలో శివకళ్యాణం మహోత్సవంగా కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని బండనాగారం గ్రామంలో శ్రీ రామ లింగేశ్వరాలయంలో శివ, పార్వతుల కళ్యాణం సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాల నడుమ శుక్రవారం రాత్రి 12 గంటలకు జరిగింది. ఈ మనోహర గడియలను వీక్షించడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలో పర్యటించిన హుస్సేన్‌నాయక్

పలు సమస్యలను పరిష్కరించాలని విన్నపం

సమస్యల పరిష్కారానికి హామీ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్‌నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ నాయక్‌తో పాటు కొంత మంది ఎస్సీ ఎస్టీ నాయకులు ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను కలిసి ఏజెన్సీ ప్రాంతంలో నివసించే నిరుద్యోగ యువతీయువకులకు నూతన లోన్ల మంజూరు చేయడంలో బ్యాంకు మేనేజర్స్ జాప్యం చేస్తున్నారని, అలాంటి వారితో మాట్లాడి ఎస్టీ నిరుద్యోగ యువత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ విషయంపై హుస్సేన్‌నాయక్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ.. ఏ బ్యాంకులోనైనా షూరిటీ లేకుండా రూ.10లక్షల వరకు లోన్ మంజూరు చేయాలనీ, మొదట బ్యాంకులో దరఖాస్తు చేసుకోవాలని, ఎవరైనా జాప్యం చేస్తే తనను సంప్రదించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా వీధి లైట్స్, సైడ్ కాల్వలు, ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకుల ఎలాంటి సమస్యలైన తనను సంప్రదించాలని, సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు పుల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, శ్రీను, ధార రఘుపతి, బలుసు రాము, బోడ సాయి, గట్టు శ్రీను, బుర్ర దుర్గారావు, ప్రశాంత్, భూక్య శ్రీను పాల్గొన్నారు.

ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

మండలంలోని నామలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలను మార్చే ఒకే ఒక ఆయుధం విద్య అని, అలాంటి విద్యను అదించడంలో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో అందించాలని ఆదేశించారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతీ సాంప్రదాయాలను ఆచరిస్తూ అభ్యసించాలని దిశానిర్దేశం చేశారు.

గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన కేంద్రాలు

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన కేంద్రాలు అనే ప్రతి ఒక్కరు వయసుతో సంబంధం లేకుండా పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని



మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మహబూబా బాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా హైస్కూల్ స్థాయి విద్యార్థులకు దేశాభివద్ధిలో గ్రంథాలయాల పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలను, కళాశాల స్థాయి విద్యార్థులకు నిరుద్యోగం ఉపాధి కల్పన అనే అంశం మీద వ్యాచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులలో సజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులుగా మీరు ప్రతి రోజు ఒక గంట గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నంత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడుతుంది అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, టి శ్రీలత, లైబ్రేరియన్ జి విజేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, గూడ నరేందర్, బి భూలక్ష్మి, అబ్బు గాని భాస్కర్, బి నరేష్ ఎ, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చి పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుతం మిర్చి పంటలలో కోయానోఫోర కొమ్మ కుళ్ళు వ్యాప్తి ఉందని దీని నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులు



పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. మండలంలోని చిన్న బంజర, పుల్లూరు గ్రామాలలో శనివారం మిర్చి పంటలను మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఎఈ వో కె.పూజిత తో కలిసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ తెగులు ప్రస్తుత వాతావరణం పరిస్థితులలో విస్తారిస్తుందని తెగుళ్ల వల్ల మొదట గోధుమ రంగు నీటి మచ్చలు, కొమ్మల భాగాల మీద ఏర్పడి కొమ్మలు కాండం భాగాలు కుళ్లి వడలి పోతాయని తెలిపారు. దీని నివారణకు అజాక్సస్ట్రోబిన్-టెబుకోనాజోల్ అనే మిశ్రమ మందును 250 మీల్లీలీటర్ల చొప్పున ప్లాంటోమైసిన్ ను కలిపి వారం వ్యవధిలో తెగులు ఉధతి తగ్గే వరకు మార్చి మార్చి పిచికారీ చేయాలని చెప్పారు. తెగుళ్ల తగ్గే వరకు యూరియాను వేయవద్దని, నల్ల తామర పురుగు ను అరికట్టడానికి తెలుపు, నీలి, పసుపు రంగు అట్టలను మిర్చి పంటలో ఎకరానికి 20చొప్పున అమర్చుకోవడం ద్వారా రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. రైతులు క్రిమి సంహారక,కలుపు మందులను పిచికారీ చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చేతులకు గ్లౌజ్ లు, మాస్కులు వేసుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వాడరాదని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సిఫారసు లను విధిగా పాటించాలని కోరారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

ఏఐకేఎంఎస్ డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్



చేశారు. శనివారం మండలంలోని కోయగూడెంలో అఖిల భారత రైతుకూలీ సంఘం బయ్యారం మండల కార్యవర్గ సమా వేశం పూణెం భిక్షం అధ్య క్షతన జరిగింది. ఈ సమా వేశంలో వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్నలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి ఏడాది కావస్తున్నప్పటికీ నేటికీ అమలుకు నోచుకోకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. రైతాంగాన్ని, కౌలు రైతుల్ని అన్ని విధాలా ఆదుకుంటానని చెప్పి రెండు లక్షల రుణమాఫీని, రైతు భరోసాను, వరి ధాన్యానికి కింటాకు రూ.500రూపాయలు బోనస్ ఇస్తానని, ప్రకతి వైపరీత్యాల వల్ల పంటల నష్టపోయిన ఎకరానికి రూ.17వేలు పరిహారం ప్రకటించి వెంటనే చెల్లిస్తామని చెప్పి నెలలు గడుస్తున్న నేటికీ అమలు చేయకపోవడం ద్వంద నీతికి నిదర్శనమన్నారు. ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సరిచేసి వాస్తవ సాగుదారులందరికీ రుణమాఫీ, రైతు భరోసా, పంట నష్టపరిహారం అందిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ నేటికీ అమలుకు పూనుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తాను ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రామచంద్ర మురళి, పాయ వెంకన్న పాల్గొన్నారు.

నాస్ పరీక్ష కోసం సిద్ధం చేయాలి

ఏఎంఓ చంద్రశేఖర్ అజాద్

నవతెలంగాణ-గూడూరు



పాఠశాలలో చదివే మూడో తరగతి విద్యార్థుల సామర్థ్యాల పరీక్ష కోసం జాతీయ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీ వ్మెంట్ సర్వే (నాస్) పరీక్షలకు విద్యార్థులు సిద్ధం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏఎంఓ ఆజాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చంద్రుగూడెం ఎంపీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం



ఈ నెల 17న ఎమ్మెల్యే కనకయ్య పర్యటనలో సందర్భంగా శనివారం మండలంలోని మెట్ల తిమ్మాపూరం బ్రిడ్జి నిర్మాణ పనులు, పలు రోడ్ల నిర్మాణ పనులను బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మధుకర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. రోడ్డు, బ్రిడ్జి పనులు ఎంత వరకు పూర్తయ్యాయో తెలుసుకొని పూర్తి వివరాలను నివేదిక రూపంలో ఎమ్మెల్యేకు సమర్పించనున్నట్టు మధుకర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, కాంగ్రెస్ నాయకులు గట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సీపీఐ(ఎం) మహాసభలు ప్రారంభం









-డోర్నకల్‌లో భారీ ప్రదర్శన -కదం తొక్కిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-మహబూబాబాద్



కదం తొక్కుతూ పదంపాడుతూ... కాళ్లకు గజ్జలు కట్టి ఆటపాట కోలాటాలు... డప్పుచప్పులు... నత్యాలతో సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలు శనివారం డోర్నకల్ మండల కేంద్రం లోని బిషప్ అజరయ్య ఫంక్షన్ హాల్‌లో పార్టీ నాయకులు అమరజీవి వై వెంకటయ్య ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత డోర్నకల్ లోని ఎన్టీఆర్ సెంటర్ నుంచి మహాసభల ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా డోర్నకల్ పట్టణాన్ని ఎర్ర తోరణాలు, ఎర్రజెండాలతో, వై వెంకటయ్య ప్రాంగణాన్ని ఘనంగా అలంకరించారు. అమరులైన సీపీఐ(ఎం) నేతల చిత్రపటాలతో ప్రత్యేక బ్యానర్ ఏర్పాటు చేశారు. ప్రదర్శన ఎన్టీఆర్ సెంటర్ నుంచి పోస్ట్ ఆఫీస్, ఎస్‌బీఐ ఏపీజే బ్యాంక్ సెంట్రల్ మీదుగా మెయిన్ బజార్ మసీద్ సెంటర్, రైల్వేస్టేషన్ మీదుగా ఫంక్షన్ హాల్‌కు చేరుకుంది. ప్రదర్శన మొదటి వరుసలో రెడ్ షర్టు ధరించిన డప్పు కళాకారులు నత్యాలతో ఆటపాటతో అలరించారు. రెండవ వరుసలో కోలాటాలతో మహిళలు అలరించారు. మూడవ వరుసలో రెడ్ శారీలు ధరించిన మహిళలు ఆటపాటతో ప్రదర్శనలో కొనసాగారు. నాలుగో వరుసలో నాయకులు రేడ్‌షెర్ట్ వాలంటీర్లు కదం తొక్కుతూ పదంపాడుతూ ప్రదర్శనలో పాల్గొన్నారు. మహాసభల ప్రాంగణంలో ప్రత్యేకంగ సీతారాం ఏచూరి స్తూపాన్ని ఏర్పాటు చేశారు. మహాసభల సందర్భంగా డోర్నకల్ పట్టణం అరుణపతాకలతో ఎరుపెక్కింది. 12:30గంటలకు మహాసభ ప్రారంభమై బహిరంగ సభ కొనసాగింది. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. మహాసభకు అధ్యక్షవర్గంగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నాయకులు గునిగంటి రాజన్న ఆల్వాల సత్యవతి భాను సీతారాం దుడ్డేల రామ్మూర్తి వ్యవహరించారు.



బీజేపీ నయా ఉదారవాద వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి

-మహాసభలో రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-గార్ల

గత కొన్ని నెలల క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మూడవ సారి తిరిగి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద మతోన్మాద విధానాలపై ఎర్ర జెండా నాయకత్వంలో పోరాటాలు ఉదతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మహాసభల పరిశీలకులు పాలడుగు భాస్కర్ అన్నారు. మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో వ్యవసాయం మీద ఆధారపడే రైతుల్ని, వ్యవసాయ కార్మికుల్ని వ్యవసాయానికి దూరం చేసి, కార్పొరేట్ వ్యవసాయంగా మార్చారని చెప్పారు. రైతులకు విరుద్ధంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొస్తే ఢిల్లీలో ఏడాది పాటు జరిగిన అందోళనలో 750మంది రైతులు ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయడం లేదన్నారు. వామపక్షాల కషితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ కేటాయించకుండా, యాంత్రాలతో పనులు చేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు అవలంభించిన విధానాలనే అనుసరిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక విధానాలపై భవిష్యత్తు పోరాటాలకు పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



'నక్సలిజం నాకేమి నేర్పింది' పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాములు రచించిన నక్సలిజం నాకేమి నేర్పింది అనే పుస్తకాన్ని జిల్లా మహాసభల సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, పుస్తక రచయిత జి.రాములు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తాక రచయిత జి.రాములు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య, ఓంకార్, గద్దర్ తదితర నాయకులతో ఉన్న సంబంధాలు విషయాలు, వరంగల్ ప్రజల సంబంధం కలిగి ఉన్న అంశాలను క్షుణ్ణంగా రాయడం జరిగిందని చెప్పారు. నక్సలిజం నాకేమి నేర్పిందని అంశంపై, సీపీఐ(ఎం)లోకి వచ్చిన ఘట్టాలను అనుసరించి రాసినట్టు తెలిపారు. పోలీసుల నిర్బంధాలు, కేసులు, జైలు జీవితం గడిపిన ఘట్టాలు, 50ఏండ్ల జిల్లా ఉద్యమ ప్రస్థానం రచించినట్టు పేర్కొన్నారు. ఈ పుస్తాక అవిష్కరణకు సహకరించిన జిల్లా నాయకత్వంకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేంద్రం కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ ఉద్యమ గురువుగా జి.రాములును చెప్పుకుంటున్న అని, రాత్రి సమయంలో విద్య నేర్పడం, ఎమర్జెన్సీ సమయంలో నాతో పాటు కొంత మందిని అరెస్టు చేసి బలపాల పోలీసుస్టేషనులో నిర్బంధించి నెల రోజులు జైలు జీవితం గడిపామని గుర్తు చేసుకున్నారు. ఓంకార్‌తో కొన్ని ప్రధాన విషయాలను తెలుసుకుని సీపీఐ(ఎం)లోకి వచ్చి జి.రాములు కృషితో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీపీఐ(ఎం)ఉద్యమ ప్రస్థానం కొనసాగిస్తున్నామని చెప్పారు.

హామీలను అమలు చేయకుంటేే పోరాటాలే

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల

అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బడిముబ్బడిగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి ప్రజలు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహాసభలో గత మూడేండ్లలో జరిగిన పార్టీ కార్యక్రమాల నివేదికను శ్రీనివాస్ ప్రవేశ పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో ప్రజా సంక్షేమ పథకాలకు దూరమైన కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కాకుండా బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో కాంగ్రెస్‌పార్టీకి అధికారం కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా మహిళలకు ఒక్క ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో లోపం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో వందలాది గుడిసెలు వేసుకున్న పేదలకు అండగా ఉంటూ ఉద్యమాలు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం, రైతుల రుణాల మాఫీ, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు, రైతులు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడుతున్నామని తదితర అంశాలపై నివేదికను ప్రవేశ పెట్టారు.

పలు తీర్మానాలకు జిల్లా మహాసభ అమోదం

జిల్లాలో బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వ్యవసాయ ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందించాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పాలని, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న జిల్లా లో ఉపాధి పరిశ్రమ లు నెలకొల్పాలని, గార్ల, గూడూరు లో డోలామైట్, బైరటిస్ పరిశ్రమలు



నెలకొల్పాలనే తీర్మానాలను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు ప్రవేశ పెట్టారు. జిల్లాలో పుష్కలంగా గ్రానైట్ క్యారీలు ఉన్నాయని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ పార్క్‌ను, గిరిజన ఐడిడిఏను ఏర్పాటు చేయాలని, బయ్యారం చెరువును మరింత అభివద్ధి చేసి సాగునీరు అందించాలని, అక్షరాస్యత శాతం పెంచాలని, ఫార్మసీ, పాలిటెక్నిక్ కళాశాల నెలకొల్పాలని, ఎస్ఆర్ఎస్‌పి ఆయకట్టు కాలువలను స్థిరీకరించి సాగునీటిని అందించాలని తీర్మానాలను ప్రవేశ పెట్టారు. జిల్లా కేంద్రంలో మెటర్నిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలని, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌ను మరింత అభివృద్ధి చేసి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, యునాని వైద్య సేవలను మరింతగా అందించాలన్నారు. అన్ని మండలాలకు చెందిన ప్రభుత్వ హాస్పిటల్‌లకు పూర్తి స్థాయిలో మందులు సరఫరా చేయాలని తదితర తీర్మానాలను ప్రవేశ పెట్టగా మహాసభ ప్రతినిధులు అమోదం తెలిపారు.

గ్రూప్-3 పరిక్ష నిర్వహణకు సర్వం సిద్ధం

జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలు

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ మహబూబాబాద్

గ్రూప్-3పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని, జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షలు కలెక్టర్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలకు (7592) మంది అభ్యర్థులు హాజరవుతున్నట్టు తెలిపారు. చీఫ్ సూపర్డెంట్లు (21)రూట్ ఆఫీసర్స్ (6) జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు (24) మంది, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (10) ఐడెంటిఫికేషన్ అధికారులు (86)మంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు జరిగే పాఠశాలలు, కాలేజీలలో చదివే విద్యార్థిని,విద్యార్థులకు లోకల్ హాలిడే ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్, మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్‌లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్క డిపార్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. కేంద్రంలో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరైన సమయంలో బయోమెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని , అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై-అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,లి రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్



ఏ.బలరాం నాయక్, ఆర్‌డిఓ కష్ణవేణి, గ్రూప్ 3, ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్స్ భద్రకాళి,బాలకష్ణ, టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్, అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : ఎస్పీ

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేక్ అని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 17,18న నిర్వహించే గ్రూప్-3 పరీక్ష నిర్మాణకు 21 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రల వద్ద బిఎన్ఎస్ఎస్163 సెక్షన్ విధించినట్లు తెలిపారు. 17వ తేదీ ఉదయం 6:00 నుంచి 18వ తేదీ సాయంత్రం రాత్రి 8 గంటల వరకు పరీక్ష కేంద్రాల వద్ద అన్ని జిరాక్ సెంటర్లు ఇంటర్నెట్ సెంటర్లు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లను నిషేధించినట్లు తెలిపారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దన్నారు. పరీక్షా సమయానికే 2 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో డీఎస్పీలు- 2, సీఐలు - 7,ఎస్ఐలు - 24, ఏఎస్ఐలు- 21, హెడ్ కానిస్టేబుళ్లు - 21 కానిస్టేబుళ్లు- 42 మహిళా కానిస్టేబుళ్లు- 21హోంగార్డులు - 40, సాయుధ సిబ్బంది - 16, మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 200 మందితో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మహాసభకు వెళ్లిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మరిపెడ



సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా మూడో మహాసభలు డోర్నకల్ పట్టణంలో జరుగుతుండగా ఎంపికైన సభ్యులు మరిపెడ మండల నుంచి శనివారం తరలి వెళ్లారు. శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ కోరారు. కార్యక్రమంలో నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, దుండి వీరన్న, నందిపాటి వెంకన్న, తదితరులు ఉన్నారు.

తొర్రూరు : మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివద్ధి సీపీఐ (ఎం) పోరాటాల వల్లనే జరుగుతుందని జిల్లా కమిటీ సభ్యులు గొల్లం అశోక్ అన్నారు. ఈ నెల 16, 17న మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో జరిగే మహాసభకు తొర్రూరు నుంచి ఆ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లగా ర్యాలీని మండల కార్యదర్శి యాకోబు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం మమత, సాంబయ్య, శ్రీనివాస్, యాకయ్య, డొంక దర్గయ్య, బోర స్వామి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సత్యార్థి సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు ఉమామహేశ్వరి, వాసవి మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్యవివాహాల నివారణ గురించి, బాలికలపై జరుగుతున్న అకృత్యాల గురించి, బాలికల మిస్సింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు, ఎన్ఎస్ఎస్ పిఓ కే. సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక దీపోత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవాలయంలో కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగిం చుట నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయ ప్రధా న అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సా మూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు అర్చక స్వాములు, సిబ్బంది అందజేయడం జరిగింది. పూజలు అభిషేకాలు, ప్రసాదాలు, తదితర వాటి ద్వారా రూ.4,03,000 ఆదధాయం వచ్చినట్టు దేవస్థానం ఈవో ఏ మారుతి, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల టాక్సీ మోటార్ క్యాబ్ సబ్సిడీ నిలిపివేత

జిల్లా పరిశ్రమల అధికారి సిద్ధార్ధ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

టీ -ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల లబ్ధిదారులకు అందిస్తున్న టాక్సీ, మోటార్ క్యాబ్ సబ్సిడీ 2024 డిసెంబర్ 1వ తేదీ నుంచి నిలిపివేస్తున్నట్టు జిల్లా పరిశ్రమల మేనేజర్ సిద్దార్థ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం పథకం మరింత సమర్థ వంతంగా అమలు చేసేందుకు సమీక్షా ప్రక్రియలో భాగంగా, పథకం మరింత సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా చేసుకుని పరిశ్రమలశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ- మహాదేవపూర్

వరంగల్‌లో ఈనెల 19న ప్రజాపాలన విజయోత్సవ సభ జరుగుతున్న సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష కుమార్ గౌడ్ వరంగల్ లో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన విజయోత్సవ సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వివిధ మంత్రులు, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు.. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ని కలిసి సన్మానించారు.



ఇన్చార్జి ఎంఈఓకు సన్మానం

నవతెలంగాణ- మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ఇన్చార్జి ఎంఈఓ, బొమ్మపూర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన శంకరయ్యను శనివారం మాజీ జెడ్పిటిసి, ప్రజాసేవకుడు గుడాల శ్రీనివాస్ సన్మానించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ సమావేశంలో దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్ శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంభందించిన ఎంపీలు,ఎమ్మెల్యేలు,జిల్లా అధ్యక్షులు, జిల్లా చైర్మన్‌లను రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.



మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని కోడెల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని కోడల నరసయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ మండల యూత్ అధ్యక్షులు తవుటమ్ నవీన్, పిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ళు దేవాలయానికి వెండి చెంబులు బహుకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు సింగరేణి వెయ్యి క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న లంబాడి బిక్కులాల్, సునీత దంపతులు కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని రూ. 11 వేలతో వెండి చెంబులను బహుకరించారు. అనంతొర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వెండి చెంబులను బహుకరించిన బిక్కు లాల్ సునీత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

కొనసాగుతున్న సర్వే...

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలో సమగ్ర కులగణన ఆర్థిక సర్వే కొనసాగుతోంది. మండలంలోని 18 గ్రామపంచాయతీలలో మొత్తం 11 150 ఇల్లు ఉండగా ఇప్పటివరకు 8 900 సర్వే చేసినట్టు ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలనే సిబ్బందిని ఆదేశించారు. ఈ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

సన్నాలపై చిన్న చూపు..!.. క్వింటాలుకు రూ.300 తగ్గింపు !

ఎండిన ధాన్యానికీ ధర తక్కువే

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

సన్నరకం ధాన్యంపై వ్యాపారులు చిన్న చూపు చూస్తున్నారు. ఫలితంగా రైతులకు ధరా ఘాతం తప్పడం లేదు. సన్నరకం పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. ఒకవేళ కొన్నా ధరను అమాంతం తగ్గిస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కోతలు కోయక ముందే వ్యాపారులు పంట పొలాల వద్దకు వచ్చి వడ్లు కావలంటూ రైతుల చుట్టూ తిరిగారు.ఇలా కోతలు కోయగానే అలా కాంటాలు చేశారు. క్వింటాలుకు పచ్చి ధాన్యాన్నే రూ. 2370కు కొనుగోలు చేశారు. ఇప్పుడు క్వింటాలుకు రూ.2050తగ్గించారు. సుమారు కింటాలుకు రూ.300 తగ్గిం చారు. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల వద్దకు వచ్చి కొనుగోలు చేసిన వ్యాపారులు ప్రస్తుతం డిమాండ్ లేదంటూ ధర తగ్గించడం పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం వ్యాపారులు సిండికేట్గా మారి ధాన్యం ధరను తగ్గించారని ఆరోపిస్తున్నారు.. సన్న రకం ఆర బెట్టిన ధాన్యానికి కూడా వ్యాపారులు ధరను తగ్గించారు. గతంలో క్వింటాలుకు రూ. 2500 పైగా పలికిన ధర ప్రస్తుతం రూ.2300 లోపు పలుకుతోంది. ప్రభుత్వం ధాన్యం ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు పెట్టడం వలన రైతులు వెళ్లడం లేదు. కేంద్రాల్లో సకాలంలో కాంటాలు కావడం లేదంటున్నారు. ఏ గ్రేడు ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తోంది. కొర్రీలను భరించలేక రైతులు క్వింటాలుకు రూ.100 తక్కువకే వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.

వడ్ల ధరను తగ్గించారు : అగయ్య, రైతు

సన్నరకం వడ్ల ధరను వ్యాపారులు తగ్గించారు. క్వింటాలుకు రూ.2050 లకు కూడా కొనుగోలు చేయడం లేదు. పచ్చి వడ్లు అవసరం లేదంటున్నారు. ఆరబెట్టిన వాటికి కూడ ధర దక్కడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో కాంటాలు కావడం లేదు.

గ్రంథాలయాలను ఎంతో అభివృద్ధి చేశాం...

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాల్లో అన్ని రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి,పోటీ పరీక్షలకు, గ్రూప్స్‌కి అవసరం అయ్యే మెటీరియల్స్, పుస్తకాలు,ఎ న్నో రకాల గ్రంథాలు, మహనీయుల జీవిత చరిత్రలు, ప్రవచనములు,చిన్న పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు, గ్రంథాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంలో ఎంతో కృషి చేశానని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ తెలిపారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో నాటి జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య , అప్పటి ఐటీడీఏ పిఓ అంకిత్ దృష్టికి తీసుకు రావడం జరిగిందనీ, గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీంతో వారు సానుకూలంగా స్పందించి అభివృద్ధికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. నాడు దాదాపుగా 25 లక్షల రూపాయలతో నూతన గ్రంథాలయ నిర్మాణానికి స్థలాన్ని గ్రామపంచాయతీ నుంచి కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసాము అని తెలిపారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఉన్న లైబ్రరీని కూడా మెరుగుపర్చి అన్ని వసతులను కల్పించి నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తెచ్చారన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని లైబ్రరీ పురాతన శిధిలావస్థలో ఉండగా తాడ్వాయిలోని ఒక పాఠశాల భవన్నానికి మరమత్తులు చేయించి తిరిగి ప్రారంభించి అందులో కొనసాగిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మంగ పేట పట్టణంలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు దాదాపుగా 10లక్షల రూపాయల నిధులు కేటాయించారన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో అక్కడ డిజిటల్ లైబ్రరీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు వాజేడు గ్రంథాలయాన్ని 10 లక్షలు, వెంకటాపురం గ్రంథాలయాన్ని కి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని అన్నారు. వెంకటాపూర్, గోవిందరావుపేట మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాల్లో మెరుగైన వసతులతో పాటు అభివృద్ధి చేశామన్నారు. ములుగు మండలంలోని రామచంద్ర పూరు గ్రామంలో కూడా గ్రామ పంచాయతీ ఆవరణంలో నూతన గ్రంథాలయం అప్పట్లో ఏర్పాటుచేస్తే ఇప్పటికి కూడా జిల్లా గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ ప్రారంభోత్సవం చేయక పోవడం దారుణం అని అన్నారు. గతంలో అనేక రోజులుగా వాడుకలోనికి లేని జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కానీ జిల్లాలో ఉన్న గ్రంథాలయ అధికారుల నిర్లక్షం వల్ల నిరుద్యోగులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ములుగు జిల్లాలో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేస్తూ, వసతులు కల్పించాలని కోరారు.



జీవనోపాధి కోల్పోయిన కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ- ములుగు

ములుగు పట్టణంలోని బండారుపల్లి రోడ్డు నిర్మాణంలో భాగంగా జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎండి సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ 20 కుటుంబాలు 30 సంవత్సరాల నుండి చిన్న చిన్న షాపులు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న వారు రోడ్డు నిర్మాణ క్రమంలో ఉపాధి లేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. కుటుంబం గడవలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి షాపులు పెట్టుకోవడానికి స్థలాలు చూపించాలని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కమిటీ సభ్యుడు కలువల రవీందర్, ఆడెపు రాజు , ముఖేందర్, లక్ష్మణ్, గౌతమ్, సాబీర్, శరబద్ధం, దేవేందర్, కృష్ణ, దయాకర్, మీసార్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.



ఫోన్ పోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

ఎస్ఐ ఏ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే ఆలస్యం చేయకుండా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో గతంలో ఫోన్ పోగొట్టుకున్న బాధితులకి టెక్నాలజీ సహాయంతో ఫోన్ వెతికి పట్టి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన బోడ మోహన్ 15 రోజుల కిందట చల్వాయి బైక్ పై వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మొబైల్ పోగొట్టుకోవడం జరిగింది. మోహన్ వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్‌వెబ్సైట్లో పొందుపరిచి లొకేషన్ ఆధారంగా ఫోన్‌ను కనిపెట్టి అప్పగించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు స్టేషన్ ద్వారా చాలామందికి వారి విలువైన మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి టెక్నాలజీ సహాయంతో వెతికి ఇచ్చామన్నారు.

రోగిని మధ్యలో దించేసిన అంబులెన్స్ డ్రైవర్

జిల్లా కలెక్టర్‌కు సింగల్ విండో చైర్మన్ ఫిర్యాదు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంకు చెందిన శేనిగారం బాపురెడ్డి హార్ట్ సమస్యతో శనివారం మహాదేవపూర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. డ్యూటీ డాక్టర్ చూసి హార్ట్ సమస్య ఉన్నదని చెప్పి 108 కు కాల్ చేస్తే అందుబాటులో లేదని చెప్పారు. కారులో పెసెంట్‌ను తీసుకొని వస్తూ మళ్ళీ అంబులెన్స్‌కు కాల్ చేయగా భూపాలపల్లిలో అంబులెన్స్‌లో ఆయనను ఎక్కుంచుకున్నారు. మార్గమధ్యలో మా జిల్లా మేనేజర్ వరంగల్‌కు తీసుకెళ్లద్దని చెప్పాడంటూ బాపురెడ్డిని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు వద్ద విడిచిపెట్టాడు. 20 నిమిషాల తర్వాత 108 జిల్లా మేనేజర్ అక్కడికి వచ్చి అంబులెన్స్ భూపాలపల్లి తప్ప వరంగల్ తీసుక వెళ్ళమని చెప్పి వెళ్ళిపోయాడు. అనారోగ్య బాధితుడిని సంబంధిత హాస్పిటల్‌కు చేరవేయడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో 108 డ్రైవర్, 108 భూపాల్ పల్లి జిల్లా మేనేజర్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మహాదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి జిల్లా కలెక్టర్ పిర్యాదు చేశారు.



కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం ఎంపేడ్, రాఘవరెడ్డి పేటలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లద్దునూరి ఐలయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఎంపేడ్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఇసం పెళ్లి బక్కయ్య, అధ్యక్షులుగా బొల్లి పైడి, ఉపాధ్యక్షులుగా అడ్డూరి సమ్మయ్య ప్రధాన కార్యదర్శిగా కన్నూరి సతీష్, కోశాధికారిగా అడ్డూరి సారయ్య, కార్యదర్శిగా మారపల్లి శశి కుమార్, ప్రచార కార్యదర్శిగా బెజ్జాల సతీష్ సహాయ కార్యదర్శిలుగా బొల్లి వెంకటయ్య, మ్యాదరి కొమురయ్య ఎన్నికయ్యారు. రాఘవ రెడ్డిపేట ఎస్సీ సెల్ గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొలుగూరి పైడయ్య అధ్యక్షులుగా జీడి మహేందర్, ఉపాధ్యక్షులుగా గోనె ప్రభాకర్, జీడి ప్రశాంత్ ప్రధాన కార్యదర్శిగా కొండ్ర రఘుపతి కోశాధికారిగా దూడపాక విష్ణుకుమార్ కార్యదర్శిగా బొంకూరి రాములు, ప్రచార కార్యదర్శిగా దుబాసి బాబు, గోదా సమ్మయ్య, సహాయ కార్యదర్శిగా దూడపాక బిక్షపతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి రవీందర్, ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య, పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజలందరికీ విద్య , వైద్యం, ఉపాధి, ఇల్లు భూమి ప్రభుత్వాలు కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని అన్నారు. మోసం చేసి గద్దెనెక్కి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం విద్య వైద్య రంగాల్ని కార్పొరేట్లకు అప్పగించి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఉపాధి లేక వలస పోతున్నారని, ఇల్లు లేక నిరాశ్రయులవుతున్నారని అన్నారు. భూమి లేక కూలి పనులు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజా హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా ధర్మయుద్ధం చేపట్టామన్నారు. 18వ తేదీన జిల్లా కలెక్టరేట్లకు విజ్ఞాపన పత్రాలు, 19, 20 తేదీలలో తహసీల్దార్‌లకు విజ్ఞాపన పత్రాలు ఇస్తామన్నారు. నవంబర్ 18 నుండి 30 వరకు జిల్లా మండలాలలో సదస్సులు, 25న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా 27, 28న ఎమ్మార్వో ఆఫీస్ ల ముందు ధర్నా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. డిసెంబర్ 2 నుండి 6 వరకు కలెక్టరేట్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష, డిసెంబర్ 9 నుంచి 12 వరకు మండలాల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, కోకిల జితేందర్, చెన్నూరి నరసింహ, కుర్రి స్వామినాథన్, బండారి దశరథం, దూడపాక రాజు దూడపాక శ్రీక ష?, గుండ్ల ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్..

బీజేపీ సభ్యత్వ నమోదులో దొంగల రాజేందర్

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు రివ్యూ, సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ శనివారం నిర్వహించారు. జిల్లా సభ్యత్వ కో ఇంచార్జ్ దొంగల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ మోసం చేసిందనే భావన ప్రజల్లో బలంగా ఉందని అన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్ దుగ్యాల రామచందర్ రావు కో ఇంచార్జ్ కూర సురేందర్ రెడ్డి , నాంసాని రమేష్, శ్రీపతి శివ, గుండెబోయిన తిరుపతి, అమీరిశెట్టి రమేష్, జక్కుల కుమార్, దుగ్యాల మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన డీఎంహెచ్‌ఓకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ- ములుగు

నూతన డీఎంహెచ్ఓ గోపాల్‌రావుని శనివారం ఆశా యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం ఆశాల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ మీ పరిధిలో ఉన్నా సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, పాప, రమాదేవి, సత్యవతి, సరిత, ప్రసన్న కుమారి, రజిత, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

తోట శ్రీధర్‌కు పలువురి పరామర్శ

నవతెలంగాణ- ములుగు

మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన తోట శ్రీధర్‌పై వేడి నీళ్ల పడి చర్మం కాలిపోవడం వల్లన ములుగు ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయనను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ పరామర్శించారు. డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం శ్రీధర్‌ని ధైర్యంగా ఉండాలని సూచించారు.



పట్టువదలని విక్రమార్కుడిలా..

గిరిజన యువకుడు సుమన్‌నాయక్ ప్రతిభ



నవతెలంగాణ-గణపురం

మనిషి తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించాడు ఓ యువకుడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు ప్రభుత్వ కొలువులను సొంతం చేసుకొని ఔరా అనిపిస్తున్నాడు. ఓవైపు పోలీస్ కొలువు చేస్తూనే ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబ సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో వాటిని అధి గమించి అనుకున్న లక్ష్యానికి చేరువవుతున్నాడు. వివరాల్లోకి వెళితే... గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన గుగులోతు వినోద- దేవుల నాయక్‌ల చిన్న కుమారుడు సుమన్‌నాయక్ 2013లో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికై ప్రస్తుతం వరంగల్‌లో విధులు నిర్వహిస్తూన్నాడు. గత సంవత్సరం సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. మళ్లీ గురువారం వెలువడిన గ్రూప్ ఫోర్ ఫలితాలలో సత్త చాటి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. గత 11 సంవత్సరాలుగా ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే ఉన్నత ఉద్యోగాల కొరకు ప్రిపేర్ అవుతున్నాడు. ఇటీవల జరిగిన గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలను కూడా రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాడు. మూడు ఉద్యోగాలు సాధించడం పట్ల అటు గ్రామస్తులు ఆయన సన్నిహితులు, స్నేహితులు బంధువుల అభినందిస్తున్నారు.

ఐదు ఉద్యోగాలకు ఎంపికైన రాజశేఖర్

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన అయిత జయమ్మ స్వామిల కుమారుడు రాజశేఖర్ ఇప్పటికే 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాదించగా గురువారం విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగంసాదించి మొత్తం ఐదు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మొదట పంచాయితీ కార్యదర్శి ఉద్యోగం సాదించి జాయిన్ కాలేదు, ఆ తర్వాత 2017లో టిఎస్ఎస్పి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాదించి ట్రేనింగ్ చేసి,కొద్దిరోజులు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత 2022లో ఫైర్, సింగరేని, గ్రూప్ 4 మూడు ఉద్యోగాలకు నోటిఫికేషన్ రాగా మూడీటికి పరీక్షలు రాసాడు. మొదట వెలువడిన సింగరేని పలితాల్లో ఉద్యోగానికి ఎంపికై జూనియర్ అసిస్టెంట్గా డిసెంబర్ 2023లో ఉద్యోగంలో చేరారు. ఉద్యోగం చేస్తుండగానే వచ్చిన ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంటు పలితాల్లో ఉద్యోగం వచ్చింది. తాజాగా గురువారం వెలువడిన గ్రూప్-4లో కూడా ఉద్యోగం సాదించారు. మొత్తం 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.దీంతో పట్టుదలతో చదువుకొని పలు ఉద్యోగాలకు ఎంపిక కావండంతో గ్రామస్తులు రాజశేఖర్ ను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 17, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ భూమి పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని పంతిని గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి పట్టా పాస్ బుక్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకో వాలని రైతులు, గ్రామస్తులు డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బరిగేల సదానందం మాట్లాడుతూ గ్రామంలో (322) సర్వేనెంబర్లో భూమి అన్యాక్రాంతమైం దని అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో బి.బాబు,బి. సతీష్, జై లింగయ్య, డి మహేష్, ఐ.ఆనందం, సందీప్, కే అశోక్, వినోద్, ప్రశాంత్ శ్రీనివాస్, యాకంబరం, ప్రశాంత్,లింగయ్య,మధు, పూల, రాజు, సుధాకర్, యాకయ్య చేరాలు, రాములు, ఎల్లమూరు, రాములు, సందీప్, కుమారస్వామి, బాబు, ఉప్పలయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పంట క్షేత్రాలను పరిశీలించిన ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త

డీఏవో ఆదేశాల మేరకు విచారణ

పరిమితి స్థాయి లెక్క కట్టి నివేదికను డిఏఓ కు అందజేస్తాం

ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామ రైతుల పండించిన జైశ్రీరామ్ గోల్డ్ వరి పంట క్షేత్రాలను శనివారం ఆర్ ఏ ఆర్ ఎస్ వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి. వెంకన్న సందర్శించి పరిశీలించారు. హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు శాయంపేట సాయి ఫర్టిలైజర్లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ గోల్డ్ వరి విత్తనాలను కొను గోలు చేసి పంట సాగు చేశారు. కల్తీ విత్తనాల వల్ల పంట నష్టపోయామని నవంబర్ 8న మండల వ్యవసాయ అధికారి గంగా జమునకు ఫిర్యాదు ఇవ్వడంతో, ఆమె జిల్లా వ్యవసా య అధికారికి లేఖ రాశారు. డి ఎ ఓ ఆదేశాల మేరకు శనివారం ఆర్ ఎ ఆర్ ఎస్ శాస్త్రవే త్త డాక్టర్ వెంకన్న, తెలంగాణ విత్తన అభివద్ధి సంస్థ సీడ్ ఆఫీసర్ పి. నవ్యక్, జిల్లా ఏవో టెక్నికల్ శ్రీధర్రెడ్డి, ఏఒ గంగా జమున, ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ లు రైతుల సమ క్షంలో పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులు ఏ పద్ధతిలో పంట సాగు చేశారో వివరాలను అడిగి తెలుసుకోగా, వెదజల్లే పద్ధతిలో పంట సాగు చేశామని రైతులు తెలిపారు. మారజోడి నిరంజన్రావు, రాయరాకుల మొగిలి తో పాటు మరి కొంత మంది రైతుల పంట క్షేత్రాలను పరిశీలించి పంట క్షేత్రంలో స్క్వేర్ మీటర్ కొలత చొప్పున గొలు సులను సేకరించారు. మంచి విత్తనాల గొలుసులతోపాటు, కల్తీ విత్తనాల గొలుసులను లెక్కించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వెంకన్న మాట్లాడుతూ డిఏఓ ఆదేశాల మేరకు పంట క్షేత్రాలను పరిశీలించామని, వివిధ దశల్లో పొలాలు ఉన్నట్లు తెలిపారు. మీటర్ స్క్వేర్ కొలత ఆధారంగా సీడ్స్ సేకరించామని, పరిమితి స్థాయి లెక్క కట్టి వారం రోజుల్లో నివేదికను జిల్లా వ్యవసాయ అధికారికి అందజేస్తామని తెలిపారు. నివేదిక ఆధారంగా డిఏవో చర్యలు తీసుకుంటారని తెలిపారు.

ధర్మసాగర్ పూర్వ విద్యార్థుల ఔదార్యం

నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో 1971 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కష్ణమూర్తి ,కేదారి ,రాధాకష్ణమూర్తి ,జనార్దన్లు పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులందరికీ షూస్ పంపిణీ చేసి తమ ఔదా ర్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ఎలుకుర్తి గ్రామ నివాసి కేదారి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ధర్మసాగర్ లో చదివిన వేలాది మంది ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు.కొందరు విదేశాలకు కూడా వెళ్లి వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారు.అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతా చక్కటి క్రమశిక్షణతో ,పట్టుదలతో మంచి స్థానానికి చేరుకోవాలని అన్నారు .మరో వక్త కష్ణమూర్తి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న మా కు టుంబం అప్పటి గురువులు చెప్పిన విద్యతోనే నేను మంచి స్థాయికి రాగలిగాను. గురువులు చెప్పే మాటలను సరియైన అలవాట్లను సరియైన పద్ధతిలో వినియోగించు కొని ఉన్నత చదువులకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు కవిత ,పద్మజ రాజమ్మ, కష్ణ ప్రసన్న పాల్గొన్నారు.



టెక్నాలజీ రంగంలో అపారమైన ఉద్యోగావకాశాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

టెక్నాలజీ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ కిట్స్ లో 41వ ఎన్యువల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పురోగతి చాలా అవసరం అని అన్నారు. విద్యావేత్తలకు ప్రాధాన్యత ఇవ్వండి,కానీ విమర్శనాత్మక ఆలోచన, సజనాత్మకత, సమస్య-పరిష్కారాన్ని కలిగి ఉన్న విద్యకు సమగ్ర విధానాన్ని కూడా పెంపొందించుకోండని అన్నారు. దాదాపు పదిహేను మంది అధ్యాపకులు కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్ డి మార్గదర్శకత్వం కలిగి ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్టార్ మల్లారెడ్డి,కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మికాంతారావు, ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, కిట్స్ కోశాధికారి పి నారాయ ణరెడ్డి, కిట్స్ యాజమాన్య కమిటీ సభ్యులు వి.సతీష్ కు మార్, పరీక్షల నియంత్రణ అధికారి వి రాజగోపాల్, అసోసియేట్ ప్రొఫెసర్, డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-శాయంపేట



కట్టుకున్న భార్య అనారోగ్యంతో చనిపోగా, పెద్ద కుమారుడు రోడ్డు ప్ర మాదంలో దుర్మరణం చెం దడం,ఉన్న చిన్న కుమారు డు తలకొరివి పెడతాడనీ ఆశపడగా అనారోగ్యాన బారిన పడి రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో డయాలసిస్ పై ఆధారపడి చికిత్స పొందుతు న్నాడు. కుమారున్ని బతికించుకోవడానికి వైద్య చికిత్స కోసం దాతలు ముం దుకు వచ్చి చేయూతనీస్తారని ఆపన్నహస్తం కోసం ఆ కుటుంబం ఎదురు చూస్తోంది. వివరాల్లోకి వెళితే శాయంపేట గ్రామానికి చెందిన ఐరబోయిన బిక్షపతి - సాంబలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. బిక్షపతి దంపతులు బీడీల పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. చిన్న కుమారుని కష్టపడి ఎమ్మెస్సీ పీజీ చేయించడంతో కరీంనగర్ కళాశాలలో ప్రైవేట్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డ చందంలా చిన్న కుమారుడు రాజ్ కుమార్ అనారోగ్యం బారినపడగా కరీంనగర్లో చికిత్స చేయించుకోగా రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో శాయంపేటలో తండ్రి వద్ద ఉంటూ డ యాలసిస్ చేయించుకుంటున్నాడు. రాజకుమార్‌కు భార్య సుమలత, బాబు మేఘంష్ ఉండగా, భర్త అనారోగ్యం బారిన పడడంతో కుమారుడితో సహా దూరంగా ఉంటున్నట్లు రాజ్‌కుమార్ తెలిపారు. తలకొరివి పెట్టాల్సిన కుమా రుడు అ నారోగ్యం బారినపడి ఉండడం, కుటుంబంలో ఒక్కొక్కరిగా మరణి స్తుండడంతో కన్నీళ్లపర్యంతమయ్యాడు. తనకుమారుడిని బతికించుకో వడానికి వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు సహాయం అందించాలని వేడుకు న్నారు. ఫోన్ పే నెంబర్ 8978703966 కి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బిక్షపతి వేడుకున్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-శాయంపేట

బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, వారి కష్టసుఖాల్లో పాలుపంచు కుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని గోవిందాపూర్ మాజీసర్పంచ్ న్యాతని సదానందం అనారో గ్యంతో బాధపడుతూ మరణించగా శనివారం సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శాయంపేట గ్రామానికి ధైనంపల్లి రవి, పత్తిపాక గ్రామానికి చెందిన బాబు ఐలమ్మ మరణించగా, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, పరకాలఏఎంసీ వైస్‌చైర్మన్ మారపల్లి బుజ్జన్న, జిల్లా నాయకు లు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, వరదరాజు, బాసని మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ధర్మాప్రచార సభ జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ జెండా ఆవిష్కరణ శనివారంసంస్కృతి రెసిడెన్సి విద్యారణ్యపురి హనుమకొండ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కమిటీ ఆదేశాలనుసారం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అలాగే 15 నవంబర్ నుండి జనవరి 19 వరకు శబరిమలకు వెళ్లే దారిలో నారాయణ తోడు దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు మెయిల్ శాంతులు ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు.

అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జాతీయ ఉపాధ్యక్షుడు వీరస్వామిగౌడ్, జిల్లా కార్యదర్శి, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కోశాధికారి సుదర్శన్, జిల్లా పిఆర్ఓ బాలరాజు, అయ్యప్ప సంపత్, గోవర్ధన వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హసన్ పర్తి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి మంత్రి హన్మకొండకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగల్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూర్ డైరెక్టర్ లు దయాకర్, వెంకటస్వామి,66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్,కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎల్ఐసి వెంకన్న, బస్కురి శ్రీనివాస్,రమేష్,తాళ్ల మధు,సంతోష్,జన్ను రమేష్, గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రల వద్ద 144 సెక్షన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించాబడే గ్రూప్ 3 పరీక్ష కేంద్రల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమి షనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రేపటి నుండి రెండు రోజుల పాటు కమిషనరేట్ పరిధిలో 127 కేంద్రాల్లో నిర్వహించబడే గ్రూప్ -3పరీక్షలను సజావుగా నిర్వహించేందుగాను 17,18 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో వుంటుంది. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు, ర్యాలీ, ఊరేగింపులు, ధర్నాలు నిషేదించబడ్డా యి.అలాగే పరీక్షా కేంద్రల పరిసరాల్లోని పరీక్ష జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయల్సి వుంటుందని ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

ఆదివారం నవంబర్ 17, 2024

www.navatelangana.com

రోడ్డుపైనే అంత్యక్రియలు

భయాందోళనలో ప్రయాణికులు, రైతుల

నవతెలంగాణ-దంతాలపల్లి



మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందగా శనివారం కుమ్మరికుంట్ల-గున్నెపల్లి ఆర్అండ్బి రోడ్డుపైనే అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో శ్మశానవాటిక కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినా శ్మశానవాటిక నిర్మాణాన్ని చేపట్టి బిల్లులు రాలేదని ప్రారంభించకుండా నిరుపయోగంగా వదిలేశారు. దీంతో గ్రామంలో ఎవరైన మరణిస్తే వారి అంతక్రియలను ఎక్కడ చేయాలో అర్థం కాని పరిస్థితిలో గ్రామస్తులు ఉన్నారు. రోడ్డుపైనే అంత్యక్రియలు చేయడంతో గ్రామస్తులు, ప్రయాణికులు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై 'నవతెలంగాణ' మండల పంచాయతీ అధికారి అప్సర్‌పాషాను వివరణ కోరగా శ్మశానవాటిక నిర్మాణం చేపట్టిన బిల్లులు మంజూరయ్యాయని,కనీస వసతులైన తాగునీళ్లు, విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించి శ్మశానవాటికను ప్రారంభించాలని చెప్పాం.ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారామిస్తామని తెలిపారు.



కులగణన సిబ్బందికి పారితోషికం ప్రకటించాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన కులగణన సర్వేలో విధులు నిర్వహిస్తున్న ఎన్యుమారేటర్లు, సూపర్వైజర్లు, సిబ్బందికి పారితోషికం విషయంలో ప్రభుత్వం స్పష్టమైన జీవో విడుదల చేసి సిబ్బందికి న్యాయం చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరవి సుధకరాచారి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణన సర్వేలో పని చేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం పారితోషకం విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. సర్వే ప్రారంభమై పది రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు సిబ్బందికి పారితోషకం ఎంత ఇస్తారో జీవో రూపంలో విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. గతంలో ప్రభుత్వాలు నిర్వహించిన సర్వేలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హోదాను బట్టి పారితోషికాన్ని నిర్ణయిస్తూ ముందే జీవో విడుదల చేసేదని గుర్తు చేశారు. కుటుంబ సర్వే నిర్వాహణలో క్షేత్రస్థాయిలో సిబ్బందికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కులగణల సర్వే గడువును పొడిగించి ఎన్యూమారేటర్లపై ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తండాల చంద్రప్రకాష్‌గౌడ్, రవి, రాజు, రాజేశ్వం పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ రెండో కుమారుడు గుర్రం సంజయ్ మృతి చెందగా వారి కుటుంబానికి శనివారం బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ మాట్లాడుతూ సంజయ్ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనం యాకయ్య, భూపతి శ్రీను, బొల్లి సారయ్య జున్నూరి వెంకన్న, దొనికల కుమారస్వామి, కారింగుల శ్రీను, గడ్డం హరికృష్ణ, గోపగాని రవి, దరావత్ కిరియ, దేవేందర్, దారావత్ రమేష్, పెనక రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం గణేష్, బుర్ర అజయ్, పొడుగు మధు, పూణెం సాయి, చంద్రం పాల్గొన్నారు.

గడ్డి మందును నిషేధించాలి

క్షీణిస్తున్న భూసారం, దెబ్బ తింటున్న పర్యావరణం

జిల్లా వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేత

జాతీయ బీసీ సంక్షేమ సంఘం

రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



మనుషుల ప్రాణాలను, భూసారాన్ని హరించివేస్తున్న గ్లైపోసెట్ గడ్డి మందును నిషేధించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారిని విజయనిర్మలను వారి కార్యాలయంలో కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కలుపు సంహారక సమ్మేళనం అయిన గ్లైపోసెట్ గడ్డి మందు రాష్ట్రంలో ప్రతియేటా వందలాది మంది మనుషుల ప్రాణాలను తీస్తూ, భూసరాన్ని దెబ్బ తీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద రైతులు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో క్షనికావేశానిక లోనై గడ్డిమందు తాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పురుగు మందుల నియంత్రణ చట్టం 1968 ప్రకారం ఏమందునైనా కేవలం 60రోజులు మాత్రమే నిషేధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. దీర్ఘకాలం నిషేదించే అధికారం మాత్రం కేంద్రప్రభుత్వ పరిధిలో ఉండడం గమనార్హం అని అన్నారు. గడ్డి మందు విచ్చలవిడి అమ్మకాలను నియంత్రిస్తూ ఈ మందు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజా చైతన్య సదస్సులు నిర్వహించాల్సిన భాద్యత వ్యవసాయాధికారులపై ఉందన్నారు.

రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కురవి



ప్రభుత్వానికి చెందిన వేలాది టన్నుల బియ్యాన్ని కాజేసిన రైస్ మిల్లర్ల యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టి, ఆస్తులు వేలం వేసి రికవరీ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం సమావేశం కురవి మండల కేంద్రంలో జరగగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేవీ పెట్టడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే రైస్‌మిల్లులకు అందజేయగా బియ్యాన్ని ప్రభుత్వానికి అందివ్వకుండా రూ.55కోట్ల రూపాయల విలువ చేసే వేలాది టన్నుల ధాన్యాన్ని అమ్ముకోవడం దారుణమన్నారు. దండుకున్న మిల్లర్లపై తూతూమంత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం కాదని,రెవెన్యూ రికవరీ యాక్ట్ నమోదు చేసి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, దంతాలపల్లి మండల కార్యదర్శి పోలెపాక వెంకన్న, మరిపెడ మండల బాధ్యులు ఎండీ రోషిద్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ కలగూర నాగరాజు అప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువకుడి హత్యపై విచారణ చేపట్టి శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల



ఇటీవల హత్యకు గురైన ఆదివాసి యువకుడు గుమ్మడి మహేష్ హత్య ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ కోరారు. గత నెలలో మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన గుమ్మడి మహేష్ కుటుంబాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శనివారం పరామర్శించి, మహేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహేష్ మృతికి గల అసలు కారణాలు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. హత్య చేసిన వారిని అరెస్టు చేసి,హత్యకు సహకరించిన వ్యక్తులను అరెస్టు చేయకుండా జాప్యం చేయవద్దని, వెంటనే మిగతా దోషులను అరెస్టు చేయాలని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావుకు సూచించారు. హత్యకు గురైన ఆదివాసి యువకుడి కుటుంబానికి అట్రాసిటి క్రింద కేసు నమోదు చేస్తే ప్రభుత్వం అందించే సాయంలో 25శాతం వెంటనే ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం సిఐ రవికుమార్,ఎస్సై జినత్ కుమార్, గ్రామ పెద్దలు మెహన్‌రెడ్డి, గుండెబోయిన నాగమణి,కె. రామకష్ణ,జి వీర్యా, వెంకన్న, దుర్గరావు, బిజెపి నాయకులు ఆర్ విమల్‌కుమార్ జైన్,గుగులోత్ దేవా, మహిళలు,యువకులు ఉన్నారు.

ఒకే పువ్వుకు.. రెండు రంగులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఒకే పువ్వుకు రెండు రకాల రంగులతో మందార పువ్వు పూస్తూ అందరిని ఆకటు కుంటుంది. మండల కేంద్రానికి చెందిన జనగాం రాజు ఇంటి ఆవరణలో పెంచు కుంటున్న మందార చెట్టుకు పూసిన పువ్వుకు రెండు రంగులు రావడంతో గ్రామ స్తులందరూ ఆసక్తిగా తిలకిస్తున్నారు.

వేములవాడలో గుండెపోటుకు గురై మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సూరయ్య (55) వేములవాడలో గుండె పోటుకు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. తమ వృత్తి నేపథ్యంలో తనకున్న కారు కిరాయికి వేములవాడకు వెళ్లగా రాత్రి సమయంలో భోజనం చేసి పడుకున్నారు. శనివారం మధ్యాహ్నం కిరాయికి తీసుకువెళ్లిన వారు తమకు ఫోన్ చేసినా ఎంతకు ఎత్తకపోవడంతో వాహనం దగ్గరికి వెళ్లి చూడగా వాహనంలో మృతి చెంది ఉన్నాడు. మృతునికి భార్య భారతమ్మ, రంజిత్ కూతురు రూప ఉన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

మిల్స్ కాలని సీఐ జే.వెంకటరత్నం

నవతెలంగాణ-వరంగల్

వివిధ కేసులు నమోదు అయిన రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వరంగల్ మిస్‌కాలని పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలలో, ఇతర చట్ట విరుద్ధమైన వాటిలో తల దూర్చకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన్నట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలే కాకుండా, వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర

చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో ఒకరు మతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, వడ్డె కొత్తపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెకొత్తపల్లి పరిధిలోని లచ్చిరాం తండాకు గుగులోత్ శ్రీను (50) తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసు కుంటూ, భార్య శాంతమ్మ, కుమారుడు అనిల్‌తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. మధ్యా హ్నం సమయంలో గ్రామ పెద్ద చెరువు అలుగు కాలువలో చేపల వేటకు వెళ్లాడు. కరెంట్‌షాక్ ద్వారా చేపలు పట్టే ప్రయ త్నంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై శ్రీను అక్కడికక్కడే మతి చెందాడు. మృతుడి భార్య శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కులం పేరుతో దూషించినందుకు ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నెక్కొండ సిఐ చంద్రమోహన్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నోడ్యూ సర్టిఫికెట్ల విషయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ను సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్ లు కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచినందుకు గోపాల్‌నాయక్ శనివారం చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఇద్దరి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు సిఐ చంద్రమోహన్ తెలిపారు.